FOR ADS.....
ఆకాంక్ష
CONTACT:
8333818121

తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :225 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం-08- ఏప్రిల్ - 2026

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ... శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!



ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు.

ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న సోమవారం (ఏప్రిల్ 6) శ్రీ వేంకటేశ్వర స్వామిని మొత్తం 77,294 మంది భక్తులు దర్శించుకున్నారు. మిగతా..2లో

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం



హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాతహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

## మళ్లీ అధికారంలోకి రావాలంటే.. సైనికుల్లా పని చేయాలి



2

- తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.
- తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు.
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని

## జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో

# ఏసీబీ ఆకస్మిక దాడులు...

### అవినీతి ఆరోపణలపై విస్తృత తనిఖీలు...

అనుమతుల్లో అక్రమాలపై అనుమానాలు టౌన్ ప్లానింగ్ విభాగంపై ఫోకస్

సిబ్బంది ఫోన్లు స్వాధీనం. కీలక పత్రాల పరిశీలనలో ఏసీబీ అధికారులు...



వివరాలు 2లో..

జగిత్యాల//ఏప్రిల్07(ఆకాంక్ష ) :జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.ఉదయం కార్యాలయం ప్రారంభమైన కొద్ది సేపటికే ఏసీబీ బృందాలు కార్యాలయానికి చేరుకుని పలు విభాగాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టడం సంచలనం రేపింది. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దాడుల సమయంలో కార్యాలయ సిబ్బంది వినియోగిస్తున్న మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరూ బయటకు వెళ్లకుండా గేట్ల వద్ద ప్రత్యేకంగా పోలీసులు మోహరించారు. లోపల ఉన్న సిబ్బందిని ఒక్కొక్కరిని ప్రశ్నిస్తూ వారి పనితీరుపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా ఫైళ్ల ఆమోద ప్రక్రియ, అనుమతుల జారీ విధానం, ఫీజుల వసూళ్ల వంటి అంశాలపై అధికారుల దృష్టి



కేంద్రీకృతమైంది.పలు విభాగాల్లో అవినీతి జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం.ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతుల కోసం భారీగా లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై

# కేటీఆర్ ఫైర్..

- తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!
- బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం.



హైదరాబాద్: పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళు తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను మిగతా..2లో

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు

- మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించింది
- సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడంతో 32 లక్షల పేర్లను తిరిగి జాబితాలో చేర్చింది
- బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. మిగతా..2లో

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు



2

- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్ నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్

ఢిల్లీ : కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు

## రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

- బంగాల్ , అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం
- బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం- స్పష్టం చేసిన అమిత్ షా



ఢిల్లీ : అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం."

– అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!

'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్ అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటు దారుల జోన్ గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటు దారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్ డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. మిగతా..2లో

## దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదు..



2

- హైదరాబాద్‌లో ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడి ప్రయత్నాన్ని మంత్రి టీజీ భరత్, ఎంపీలు సానా సతీశ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు.
- వైసీపీ నేతలు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

అమరావతి, విశాఖపట్నం, ఢిల్లీ, ఏప్రిల్ : హైదరాబాద్‌లో ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడి ప్రయత్నాన్ని మంత్రి టీజీ భరత్, ఎంపీలు సానా సతీశ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

## రామగుండం రాజకీయాల్లో

# సంచలనం...

ఫోర్జరీ ఆరోపణలతో అభ్యర్థిత్వంపై న్యాయపోరాటం...



గోదావరిఖని//ఏప్రిల్07(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ రాజకీయాల్లో సంచలనం రేగింది. కారంగుల వాణి (రమ్య) ఎన్నికల సమయంలో ఫోర్జరీ పత్రాలను వినియోగించి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈ వ్యవహారం ఇప్పుడు న్యాయస్థానాల వరకు వెళ్లింది. అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ పలు కోర్టుల్లో కేసులు దాఖలవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ నేతృత్వంలో చట్టపరమైన పోరాటం కొనసాగుతోంది. ఎన్నికల సమయంలో సమర్పించిన పత్రాల్లో భారీగా అక్రమాలు జరిగాయని, నకిలీ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, కుల ధృవీకరణ పత్రం, విద్యాసర్టిఫికేట్లు, అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు ఇచ్చారని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదం ప్రస్తుతం Telangana High Court ýË W.P. చీశీ.10304/2026గా నమోదు కాగా, పెద్దపల్లి జిల్లా కోర్టులో EP/OP No.1/2026గా విచారణలో ఉంది. హైకోర్టు ఈ కేసును సీరియస్‌గా పరిగణించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. తదుపరి విచారణలో సమర్పించిన పత్రాల నిజానిజాలపై కోర్టు దృష్టి సారించే అవకాశం ఉంది. ఫిర్యాదుదారుల వాదన ప్రకారం, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ నకిలీ పత్రాలతో పోటీ చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కారంగుల వాణి అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేసి, మిగతా..2లో

## ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు 100 రోజుల పాటు 'జల సంరక్షణ' డ్రైవ్'



వివరాలు 2లో..

- విజయవాడ కానూరులో గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యశాల
- ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి – అనంతపురం కలెక్టర్‌పై ప్రశంసల జల్లు
- 20 వేల బోరుబావుల రీఛార్జ్ అద్భుతమన్న పవన్

అమరావతి : "నీరు లేనిదే జీవం లేదు. జల వనరులను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. అది మనందరి సామాజిక బాధ్యత" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ్టి నుంచి జులై 14 వరకు 100 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామీణ తాగునీటి వ్యవస్థలపై అధికారులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. కానూరులో కీలక వర్క్‌షాప్ : విజయవాడ నగర శివారు కానూరులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్

మొదటి పేజి తరువాయి

## జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక దాడులు...

ఉండటంతో ఆ విభాగంపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, నిబంధనల ఉల్లంఘనల విషయంలో అక్రమాలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలోని కీలక ఫైళ్లను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఇటీవల జారీ చేసిన అనుమతులు, పెండింగ్ ఫైళ్ల వివరాలు, సంబంధిత అధికారుల పాత్రపై సమగ్ర విచారణ కొనసాగుతోంది. ఫైళ్లలో మార్పులు, అక్రమంగా జారీ చేసిన అనుమతులపై ఆధారాలు సేకరిస్తున్నారు. దాడుల సమయంలో కొన్ని కంప్యూటర్లు, రికార్డులు, రిజిస్టర్లు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదైన వివరాలను కూడా సాంకేతిక నిపుణుల సహాయంతో పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లావాదేవీలు, అనుమానాస్పద ఖాతాలపై కూడా దృష్టి పెట్టినట్లు సమాచారం. కార్యాలయ సిబ్బందిని వేర్వేరు గదుల్లో కూర్చోబెట్టి విచారణ చేపట్టడం గమనార్హం. ప్రతి ఉద్యోగి బాధ్యతలు, గతంలో తీసుకున్న నిర్ణయాలు, అనుమతుల జారీ విధానం గురించి ప్రశ్నలు అడిగి వివరాలు నమోదు చేస్తున్నారు. కొంతమంది సిబ్బంది నుంచి కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. ఈ దాడుల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజలు తమ పనుల కోసం వచ్చినప్పటికీ అధికారులు ఎవరినీ లోపలికి అనుమతించలేదు. గేటు బయట ప్రజలు గుమికూడగా, లోపల జరుగుతున్న పరిణామాలపై ఆసక్తిగా చర్చించుకున్నారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో అవినీతి పెరిగిందని, సాధారణ పనులకే సైతం లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఏసీబీకి చేరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు సమాచారం సేకరించి ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులకు దిగినట్లు తెలుస్తోంది. దాడులు పూర్తయ్యాక అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. విచారణలో బయటపడే వివరాల ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. అవసరమైతే కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేయనున్నట్లు సమాచారం. ఈ సంఘటనతో జగిత్యాల పట్టణంలో కలకలం రేగింది. మున్సిపల్ కార్యాలయంలో అవినీతి వ్యవహారాలు బయటపడతాయా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రజలు మాత్రం ఈ దాడుల ద్వారా అవినీతి బయటపడాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## రామగుండం రాజకీయాల్లో సంచలనం...

ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మరోవైపు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వర్గం ఈ ఆరోపణలను ఖండిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసమే తమపై తప్పుడు కేసులు పెట్టారని చెబుతోంది. కోర్టులో తమ వాదనలు బలంగా వినిపించి నిజాన్ని వెలికితీస్తామని పేర్కొంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో రామగుండం రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. స్థానికంగా ఈ అంశం ప్రధాన చర్చగా మారగా, ప్రజలు కూడా ఈ కేసు ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నైతికత ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. మొత్తంగా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్‌కు సంబంధించిన ఈ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ చర్చకు దారి తీస్తూ, న్యాయస్థానాల తీర్పు కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను

రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరింది. జాతీయ సగటు 9.9 శాతం ఉండగా, తెలంగాణ వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఆర్బీఐ స్టాటిస్టిక్స్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.87 లక్షలకు పెరిగింది. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చివరకు కేరళను కూడా అధిగమించి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది" అని రేవంత్ రెడ్డి తన లేఖలో స్పష్టంగా వివరించారు. కేరళ సాధించిన విజయాలు కొన్ని దశాబ్దాల కృషి ఫలితమని అంగీకరిస్తూనే, ప్రత్యేకంగా విజయన్ హయాంలో ఏం జరిగిందో అక్కడి ప్రజలకు వివరించాలని హితవు పలికారు.

### పేదరిక నిర్మూలన, అవినీతిపై సూటి ప్రశ్నలు

2025 చివరి నాటికి కేరళ తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా అవతరిస్తుందని విజయన్ చేసిన ప్రకటనను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ఇప్పుడు ఏప్రిల్ 2026 నడుస్తోంది. ఇంకా 64,006 కుటుంబాలకు మైక్రో-ప్లాన్‌లు అందుతున్నాయని మీరే లేఖలో చెబుతున్నారు. మరి తీవ్ర పేదరికం నిజంగా నిర్మూలించబడిందా? నవంబర్ 1, 2025 నాటి మీ ప్రకటనను ఏదైనా స్వతంత్ర సంస్థ ధృవీకరించిందా?" అని నిలదీశారు. నీతి ఆయోగ్ అవినీతి ర్యాంకింగ్స్‌ను తాను గౌరవిస్తానని, కానీ కేరళ నిజంగానే అవినీతి రహిత రాష్ట్రమైతే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న గోల్డ్ స్మగ్లింగ్ కేసు ఎందుకు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. అలాగే, శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి మాయమైనట్లు ఆరోపణలున్న 4.5 కిలోల బంగారం లెక్క తేలలేదని గుర్తుచేశారు.

### మాది 'తెలంగాణ రైజింగ్' విజన్

తమ ప్రభుత్వ దార్శనికతను వివరిస్తూ.. 'తెలంగాణ రైజింగ్' తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దంలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయమన్నారు. హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ', జహీరాబాద్‌లో 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్' ఈ లక్ష్య సాధనకు మూలస్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. కేరళలో రాబోయే కొత్త ప్రభుత్వం 'నవ కేరళం' విజన్‌ను అమలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని, త్వరలోనే అక్కడి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారంటూ విజయన్‌కు చురకలు అంటించారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ...

## శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!

వీరిలో 26,796 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 7 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. రద్దీ తగ్గడంతో సామాన్య భక్తులకు దర్శనం వేగంగా జరుగుతోంది

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..

అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ అధికారంలోకి రావాలంటే..

## సైనికుల్లా పని చేయాలి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31 ప్రాజెక్టులకు SIPB ఆమోదం - అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురంలలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రొడక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రం నుంచి సహకారం కూడా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనలతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటంపై కూడా దృష్టి సారించాలని చంద్రబాబు సూచించారు. ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు: భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్ ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈఎస్ లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఓ ఎస్‌ఓపీని సిద్ధం చేయాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఈ భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని బాణసంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి



ఆదేశించారు. బాణసంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలు లాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్ ను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు. ఐటీ, ఈ అండ్ సీ : మొత్తం 11 పెట్టుబడులు రూ.18,210.36 కోట్ల పెట్టుబడులు, 36,411 ఉద్యోగాలు

**రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ ఒంగోలు**

**రూ.82.49 కోట్ల పెట్టుబడి 120 ఉద్యోగాలు**

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలి: రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వీటితో పాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందని స్పష్టం చేశారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం అధికారులకు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకో లాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలని, దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రొడక్టు పర్ఫెక్షన్ పై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచాలని సూచించారు.

## ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు - 100 రోజుల పాటు 'జల సంరక్షణ' డ్రైవ్'

మొదటి పేజి తరువాయి

కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో ఒక కీలక వర్క్‌షాప్ జరిగింది. 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' అనే అంశంపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు, నిపుణులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు ఈ కార్యశాలలో పాలుపంచుకున్నారు.

### 'ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు - 100 రోజుల పాటు 'జల సంరక్షణ' డ్రైవ్'

ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి ఎక్కువ. అక్కడ ఏకంగా 20 వేల బోరుబావులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. కలెక్టర్ నిశాంత్ కుమార్ చొరవ తీసుకుని ఆ బోరుబావులన్నింటినీ రీఛార్జ్ చేయించారు. తద్వారా అక్కడ భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగింది. ఇది చాలా గొప్ప విషయమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ చర్య వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చాలా సానుకూల ప్రభావం పడిందన్నారు. ఇలాంటి వినూత్న పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కాలుష్యంపై తీవ్ర ఆందోళన : రాష్ట్రంలో నదులు, కాలువలు కలుషితం కావడంపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మన జల వనరుల్లో 70 నుండి 80 శాతం కాలుష్యానికి ప్రధాన కారణాలు మూడు ఉన్నాయని చెప్పారు. అవి మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఆక్వాకల్చర్ కార్యకలాపాలు. వీటి వల్లే నీరు ఎక్కువగా కలుషితం అవుతోందని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దానికితోడు సరైన పర్యవేక్షణ లేదు. ఈ సవాళ్లను అధిగమించడానికి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను పవన్ ఆదేశించారు. 100 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ : "నీటి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇవాళ్టి నుంచి జూలై 14 వరకు వంద రోజుల పాటు జల సంరక్షణపై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. ఈ మహాకార్యంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి. నీటి సరఫరా వ్యవస్థల ఏర్పాటులో పాత పద్ధతులు కాకుండా శాస్త్రీయ పద్ధతులను పాటించాలి. ఆధునిక సాంకేతికతను తప్పనిసరిగా వాడాలి" అని పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పవన్ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో అలసత్వం వహించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యశాలలో నిపుణులు ఇచ్చే ప్రతి సలహాను,



రూపొందించే ప్రతి కార్యాచరణను ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు. అంతేకాదు, వీటి అమలును క్షేత్రస్థాయిలో తాను స్వయంగా పర్యవేక్షిస్తానని పవన్ కల్యాణ్ అధికారులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. "నీటి వనరుల సంరక్షణ ప్రజలందరి బాధ్యత. అనంతపురం జిల్లాలో నిరుపయోగంగా ఉన్న 20 వేల బోరుబావులను రీఛార్జ్ చేసి, భూగర్భ నీటిమట్టాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషించిన కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు నా ప్రత్యేక అభినందనలు. ఇలాంటి వినూత్న పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు : రాజ్ నాథ్ సింగ్

మొదటి పేజి తరువాయి

వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్ పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి."

**--రాజ్‌నాథ్ సింగ్, రక్షణమంత్రి**

ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్ నాథ్ ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.

### కేంద్రంపై టీఎంసీ ఫైర్

మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

### పాకిస్థాన్ రక్షణ మంత్రి పిచ్చి ప్రేలాపనలు

కాగా కొద్ది రోజుల క్రితం భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరుపారేసుకున్నారు. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పిచ్చి ప్రేలాపనలు చేశారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే, తన వాదనలకు బలం చేకూర్చేలా ఖవాజా, ఎటువంటి ఆధారాలూ ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను తిప్పికొడతామని ఖవాజా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు

మొదటి పేజి తరువాయి

నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్ ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారు.

### దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు!

ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఏడాది అక్టోబర్ చివరి



నాటికి గుర్తించిన 7.66 కోట్ల మంది ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే, ప్రస్తుతానికి రాష్ట్రంలో జరిగిన మొత్తం తొలగింపుల శాతం 11.85 శాతానికి పైగా ఉన్నాయి. అలాగే, ఎస్ ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన మొత్తం తొలగింపుల సంఖ్య 90.83 లక్షలకు పైగా ఉంది. పరిశీలనలో ఉన్న 60.06 లక్షల మంది ఓటర్లలో దాదాపు 27.16 లక్షల మందిని జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో అత్యధిక తొలగింపులు నమోదైనట్లు గణాంకాలు తెలిపాయి. ఈ జిల్లాలో న్యాయపరమైన పరిశీలనలో ఉన్న 11.01 లక్షల పేర్లలో 4.55 లక్షలకు పైగా పేర్లను జాబితా నుంచి తొలగించారు. దీనితో ఆ జిల్లాలో పరిశీలనలో ఉన్న ఓటర్ల తొలగింపు శాతం సుమారు 41.33 శాతానికి చేరింది. అలాగే, బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న ఉత్తర 24 పరగణాల జిల్లాలో కూడా గణనీయమైన తొలగింపులు నమోదయ్యాయి. ఇక్కడ పరిశీలనలో ఉన్న 5.91 లక్షల మంది ఓటర్లలో 3.25 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. అలాగే మాల్దా జిల్లాలో న్యాయపరమైన సమీక్షలో ఉన్న 8.28 లక్షల మంది ఓటర్లలో 2.39 లక్షలకు పైగా ఓటర్లను జాబితా నుండి తొలగించారు. అలాగే, న్యాయపరమైన పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొలగింపుల సంఖ్య దాదాపు 2.23 లక్షలు, తూర్పు బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాదియా జిల్లాలో 2.98 లక్షలుగా నమోదైనట్లు ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చెందిన భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న కోల్‌కతా సౌత్‌లో 28,000 మందికి పైగా ఓటర్లను తొలగించారు. కోల్‌కతా నార్త్‌లో పరిశీలనలో ఉన్న సుమారు 39,000 మంది ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. 294 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరగనుంది.

## రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే

## దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్ , జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్ షా అన్నారు.

### మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్ ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్ , విక్రమ్ సారాభాయ్ , ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్ ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్ ఎస్ ఎస్ ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

### బంగాల్ లో పరివర్తన ఖాయం

ఇక బంగాల్ లో ఈసారి 'పరివర్తన' (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు. అసోంలోని పాథార్ కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్ వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్ , కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్ షా ప్రశ్నించారు. కరీంగంజ్ పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.

# సంపాదకీయం

## పంట అమ్మకం దాకా రైతు వెంటే!

భారతదేశంలో రైతు కోసం కనీస మద్దతు ధర (మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌ఎమ్‌ఎస్‌పీ) ప్రకటించడం కొత్త విషయం కాదు. కానీ రైతు పంటను గిట్టుబాటు ధరకు నిజంగా కొనుగోలు చేయడం మాత్రం ఇప్పటికీ చాలా చోట్ల జరగడం లేదు. అందుకే ఈ రోజు రైతు అడుగుతున్న అసలు ప్రశ్న "ప్రభుత్వం ధరను మాత్రమే ప్రకటిస్తుందా? లేక రైతు పంటను నిజంగా కొనుగోలు చేస్తుందా?". ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం తన చర్యలతో సమాధానం చెబుతున్నది. రైతు భరోసా, రుణమాఫీ, పంట నష్టం సహాయం, పంట బీమా, సన్న రకపు ధాన్యానికి బోనస్, మొక్కజొన్న జొన్నలకు ఎమ్ఎస్‌పీ కొనుగోళ్లు, మార్క్‌ఫెడ్ ద్వారా మార్కెటింగ్ భరోసా... ఇవన్నీ కలిపి చూస్తే తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది కేవలం వ్యవసాయంపై మాట్లాడే ప్రభుత్వం కాదు రైతు పక్షాన నిలబడి, రైతు జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న ప్రభుత్వం అన్నది స్పష్టమవుతున్నది. భారతదేశంలో వ్యవసాయంపై చర్చ జరిగేటప్పుడు చాలా సందర్భాల్లో మనం ఉత్పత్తి గురించే ఎక్కువగా మాట్లాడుతుంటాం. దిగుబడులు ఎలా పెంచాలి, మెరుగైన విత్తనాలు ఎలా అందించాలి, సాగునీరు ఎలా కల్పించాలి, యాంత్రీకరణ ఎలా తీసుకురావాలి... ఇవన్నీ అవసరమైన అంశాలే. కానీ రైతు జీవితాన్ని దగ్గరగా గమనించిన నాకు ఒక విషయం స్పష్టంగా తెలుసు రైతు అసలు సమస్య పంట పండించడం కాదు, పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడమే. ఒక రైతు విత్తనం వేస్తాడు. ఎరువు వేస్తాడు. కూలి ఖర్చు పెడతాడు. ప్రకృతి విపత్తులను, తెగుళ్లను, మార్కెట్ అనిశ్చితిని ఎదుర్కొంటాడు. కానీ చివరికి తన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు సరైన ధర రాకపోతే, అతని కష్టం అంతా విలువ కోల్పోయినట్టే! అందుకే రైతు సంక్షేమం అంటే కేవలం పంట పండించే దశలో సాయం కాదు, పంట అమ్ముకునే దశలో కూడా ప్రభుత్వం రైతు పక్కన నిలవాలి. ఇదే తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ దృక్పథం. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనేక పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది. కనీస మద్దతు ధర ప్రకటించడం తప్పు కాదు. కానీ రైతు అడిగే అసలు ప్రశ్న ఏమిటంటే "ప్రకటించిన మద్దతు ధర రైతు చేతికి నిజంగా చేరుతోందా?" అన్నది. మద్దతు ధర కాగితాలపై ఉండొచ్చు. ప్రకటనల్లో ఉండొచ్చు. కానీ రైతు మార్కెట్ యార్డుకు వెళ్లినప్పుడు, అక్కడ వ్యాపారి తక్కువ ధర చెబితే, ప్రభుత్వ కొనుగోలు లేకపోతే ఆ కనీస మద్దతు ధర ఉపయోగం రైతుకు ఉండదు. అందుకే కనీస మద్దతు ధర అంటే కేవలం ప్రకటన కాదు, రైతు చేతికి అందే హామీ కావాలి. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక స్పష్టమైన మార్గాన్ని చూపుతోంది. ఈ రోజు దేశంలో చాలా రాష్ట్రాలు కనీస మద్దతు ధర గురించి మాట్లాడుతున్నాయి. కానీ తెలంగాణ మాత్రం కనీస మద్దతు ధరను రైతు జీవితంలో అమలయ్యే విధానంగా మార్చుతోంది. కేంద్ర ప్రభుత్వం కింద ప్రధానంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి కొన్ని పంటలకు మాత్రమే పరిమిత మద్దతు ఇస్తోంది. అంతేగాక, రాష్ట్రం మొత్తం ఉత్పత్తిలో కూడా కేవలం 25శాతం వరకు మాత్రమే కొనుగోలు చేసే పరిమితి ఉంది. అంటే కనీస మద్దతు ధర ప్రకటించినా, రైతులందరికీ పూర్తి రక్షణ ఉండదు. ఇక్కడే తెలంగాణ భిన్నంగా ఆలోచిస్తోంది. రైతు కోసం ధర ప్రకటించడం కాదు, రైతు పంటను కొనుగోలు చేయడం ముఖ్యం అని తెలంగాణ నిరూపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు కేవలం కనీస మద్దతు ధర మాత్రమే కాకుండా, సన్న రకపు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తోంది. ఇది రైతుకు నేరుగా అదనపు ఆదాయం. దిగుబడిని బట్టి ఎకరాకు రూ.20,000 నుంచి రూ.25,000 వరకు అదనపు లాభం రైతులకు లభిస్తోంది. ఇది ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే వ్యవసాయ విధానం కేవలం "ఎంత పండింది?" అన్నదానికే పరిమితం కాకూడదు. "రైతు చేతిలో ఎంత మిగిలింది?" అన్నదే అసలు ప్రశ్న. ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో సమాధానం చెబుతోంది. గత రెండు సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న, జొన్న వంటి పంటలకూ కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోళ్లు చేపట్టడం ద్వారా రైతుల్లో విశ్వాసాన్ని పెంచింది. ఇది చిన్న విషయం కాదు. ఎందుకంటే దేశవ్యాప్తంగా కనీస మద్దతు ధర గురించి మాట్లాడినా, రైతు చేతికి నిజంగా మద్దతు ధర అందేలా, ప్రభుత్వ కొనుగోలు ద్వారా భరోసా కల్పిస్తున్న రాష్ట్రాలు చాలా అరుదు. తెలంగాణ మాత్రం స్పష్టంగా చెబుతోంది "రైతు పంట ఏదైనా కావచ్చు, రైతు నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత". తెలంగాణలో ఈ కొనుగోలు వ్యవస్థను సమర్థంగా అమలు చేస్తున్న నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్ (పీూ=ఖ-ఖీజుణ). రైతు పంటకు మార్కెట్‌లో ధర పడిపోతే, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోలు చేస్తోంది. 202324 నుంచి 21 మార్చి 2026 వరకు మార్క్‌ఫెడ్ ద్వారా 2,96,424 మంది రైతులు లబ్ధి పొందగా, 7,94,716 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు జరిగాయి. మొత్తం కొనుగోళ్ల విలువ రూ.2,655 కోట్లు. ఇందులో 202324లో జొన్న కొనుగోలు 93,900 మెట్రిక్ టన్నులు, 202425లో జొన్న కొనుగోలు 1,54,281 మెట్రిక్ టన్నులు, 202526లో మొక్కజొన్న కొనుగోలు 3,76,167 మెట్రిక్ టన్నులు కాగా, మొక్కజొన్న కొనుగోలు విలువ రూ.902.80 కోట్లు. ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి తెలంగాణలో కనీస మద్దతు ధర కేవలం పత్రికా ప్రకటన కాదు, రైతు జీవితంలో అమలు అవుతున్న వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం రైతు కోసం తీసుకుంటున్న చర్యలు కేవలం మార్కెటింగ్‌కే పరిమితం కావు. రైతు జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వం అండగా నిలవాలి అనే ఉద్దేశంతో సమగ్ర చర్యలు తీసుకుంటోంది. రైతు భరోసా కింద ఎకరాకు సీజన్‌కు రూ.6,000,

## రాగి నుంచి ఫైబర్‌కి మార్పు మంచిదే



రాగి డిమాండ్‌కు, సరఫరాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో టెలికాం రంగం రాగి నుంచి ఫైబర్‌కు మారుతోంది. ఈ క్రమంలో నిరర్థకంగా మారుతున్న రాగి తీగల రీసైక్లింగ్‌ను ఫైబర్ కేబుళ్ల ఏర్పాటుకు పెట్టుబడిగా మార్చుకోవచ్చా? ఈ దిశగా మన దేశానికి మంచి అవకాశాలు కనిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రాగి ధరలు ప్రపంచ ఆర్థికాన్ని ప్రతిబింబిస్తూ వచ్చాయి. నేటి ప్రపంచం ఈ లోహానికి సంబంధించి తీవ్రకొరతను ఎదుర్కొంటోంది. దీర్ఘకాలంగా డిమాండ్‌కు సరఫరాకు మధ్య పూడ్చలేని వ్యత్యాసం చోటుచేసుకుంటోంది. పునరుత్పాదక ఇంధన వ్యవస్థలకు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌కు, విద్యుదీకరణకు, మౌలిక వసతుల రంగంలోనూ రాగి అవసరం చాలా ఉంది. కానీ దాన్ని తవ్వితీయడానికి చాలా సమయమూ, డబ్బూ వెచ్చించాల్సి వస్తోంది. పర్యావరణపరంగానూ ఇది సంక్లిష్టమైన వ్యవహారం. పెద్ద మొత్తంలో ముడిఖనిజాన్ని శుద్ధిచేస్తే కానీ వినియోగార్హత ఉన్న లోహం రాదు. 2030 నాటికి ప్రపంచ డిమాండులో 80శాతం మాత్రమే సరఫరా అవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో పలు దేశాల్లో జాతీయ బ్రాడ్‌బ్యాండ్ ప్రోగ్రామ్‌ల కింద కాపర్ నెట్‌వర్క్ స్థానంలో ఫైబర్‌ను ప్రవేశపెడుతున్నారు. ఇండియాలో నేషనల్ బ్రాడ్‌బ్యాండ్ మిషన్ 2.0, అమెరికాలో బీడ్ ప్రోగ్రామ్, కెనడాలో యూనివర్సల్ బ్రాడ్‌బ్యాండ్ ఫండ్, ఆస్ట్రేలియాలో ఎన్‌బీఎన్ అప్‌గ్రేడ్స్ లాంటివన్నీ అదే బాటలో ఉన్నాయి. ఏటీఅండ్‌టీ, బీటీ గ్రూప్, ఆరంజ్ లాంటి ప్రధాన ఆపరేటర్లు కూడా రాగి వాడకం నుంచి తప్పుకొంటున్నారు. ఈ మార్పు అనూహ్యంగా రాగి కొరతకు ఒక కొత్త పరిష్కారాన్ని తెరమీదికి తెచ్చింది.

### లాభాలు అపారం

వాడుకలో లేని టెలికాం నెట్‌వర్క్ నుంచి లక్షలాది టన్నుల రాగిని రాబట్టుకోవచ్చు. భారతదేశంలో బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ లాంటి సంస్థల దగ్గర పునర్వినియోగానికి పనికొచ్చే కాపర్ పెద్ద మొత్తంలో ఉంది. రాగి మాత్రమే కాదు, ఈ ప్రతిష్ఠాత్మక సంస్థల దగ్గరి సరకులో బంగారం, వెండి, కొబాల్ట్, టైటానియం లాంటి విలువైన లోహాలూ ఉంటాయి. వీటిని రీసైకిల్ చేయడం వల్ల రాగి సరఫరాకు తోడ్పటమే కాక ఫైబర్ నెట్‌వర్క్ వ్యాప్తికి కావాల్సిన నిధులనూ సమకూర్చుకోవచ్చు. సర్క్యులర్ ఎకానమీని బలోపేతం చేసుకోవడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కాలంచెల్లిన టెలికాం నెట్‌వర్క్ నుంచి రాగిని వెలికితీసి రీసైకిల్ చేయడం వల్ల ఆర్థికంగానూ, వాతావరణం పరంగానూ ఎన్నో ప్రయోజనాలున్నాయి. సంప్రదాయ గనుల తవ్వకం పర్యావరణం మీద చూపే దుష్ప్రభావం 15శాతం తగ్గుతుంది. సేకరణ ఖర్చు కలిసివస్తుంది, సరఫరా వేగవంతమవుతుంది. అంతేకాక, నిరర్థకంగా ఉన్న ఆస్తుల నుంచి సత్వర ప్రతిఫలం లభిస్తుంది. ఉదాహరణకు తమకు అందుబాటులో ఉన్నదాంట్లో కొంత రీసైకిల్డ్ కాపర్ అమ్మకం ద్వారానే బీటీ గ్రూప్‌నకు దాదాపు 105 మిలియన్ పౌండ్లు సమకూరాయి. వచ్చే దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఫైబర్‌ను ప్రవేశపెట్టడం వల్ల నిరుపయోగమయ్యే నెట్‌వర్క్ నుంచి 8 లక్షల టన్నుల రాగిని సేకరించవచ్చని అంచనా. రీసైక్లింగ్ ద్వారా వచ్చే ఈ ఆదాయం కీలకం కానుంది. ఎందుకంటే రాగి కేబుళ్ల స్థానంలో ఫైబర్‌ని ప్రవేశపెట్టడానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు కావాలి. ఆ ఖర్చులను పునర్వినియోగంలోకి వచ్చే రాగి అమ్మకాల ద్వారా భర్తీ చేయవచ్చు. హిందాల్కో ఇండస్ట్రీస్ లాంటి సంస్థలు ఇప్పటికే ఆధునిక సాంకేతికత సాయంతో టెలికాం స్క్రాప్ రీసైక్లింగ్ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి.

### తప్పనిసరి అవసరం

ప్రపంచంలోనే అత్యధిక విస్తృతి కలిగిన రాగి కేబుళ్ల నెట్‌వర్క్ ఉన్న దేశం మనది. దేశీయంగా ఫిక్స్‌డ్ లైన్ నెట్‌వర్క్ ప్రధానంగా రాగితోనే తయారైంది. ఇందులో ప్రధాన వాటా బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లదే. ముఖ్యంగా 1985–2010 మధ్య 4.5కోట్ల కి.మీ. లైన్స్ వేశారు. 20–35 ఏళ్లు కావడంతో వాటి నాణ్యత చాలావరకూ క్షీణించింది. దాన్నుంచి లక్షలాది టన్నుల రాగిని సేకరించవచ్చు. దాన్ని బాగుచేసి తిరిగి అమ్మడమే కాకుండా, పాత గొట్టాలనూ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటుకు పునర్వినియోగించవచ్చు. నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. పనితీరూ తేలికవుతుంది. మూడున్నర లక్షల అడుగుల కేబుల్ నుంచి రాగిని సేకరిస్తే దాదాపుగా 10లక్షల డాలర్ల వరకూ పొదుపు చేయవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. మొత్తమ్మీద ఈ కాపర్ పునఃసేకరణ ద్వారా బహుళ మార్గాల్లో ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా రాగికి డిమాండ్ పెరుగుతోంది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం వల్ల సరఫరాలో కొరత ఏర్పడుతోంది కాబట్టే నిరుపయోగంగా ఉన్న నెట్‌వర్క్‌ల నుంచి కాపర్ సేకరణ తప్పనిసరైంది. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో ప్రయోజనకరంగా సాగాలంటే– ఆయా పాత నెట్‌వర్క్‌ల ఆస్తుల సవివర జాబితా రూపొందించాలి. ఏరియల్, అండర్‌గ్రౌండ్ కేబుల్ మ్యాపింగ్ కచ్చితంగా జరగాలి. దశలవారీగా సేకరణ కార్యక్రమం చేపట్టాలి. రీసైక్లింగ్ సంస్థలతో బలమైన భాగస్వామ్యం ఏర్పరచుకోవాలి. ఏఐ సహకారంతో డాక్యుమెంటేషన్, ప్లానింగ్‌లను పక్కాగా సిద్ధం చేసుకోవాలి.

భారత ఇంజినీర్లదే ప్రధానపాత్ర

గ్లోబల్ టెలికాం రంగం రాగి నుంచి ఫైబర్‌కు మారుతున్న కీలక దశలో భారతీయ ఇంజినీర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నెట్‌వర్క్ సర్వేల నిర్వహణ, రూట్ ఫీజిబిలిటీ అధ్యయనాలు, జీఐఎస్/సీఏడీ డ్రాయింగ్స్‌ను సవివరంగా రూపొందించడం లాంటివన్నీ వారు చేస్తున్నారు. వస్తు సామగ్రికి బిల్స్ సిద్ధంచేయడం, విలువ నిర్ధారణ, సామర్థ్యాలను అంచనా వేయడం, ప్రాజెక్ట్ డాక్యుమెంటేషన్ లాంటి బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సాంకేతిక నైపుణ్యాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ధి కలిగేలా చూడటం, ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లోనూ అత్యుత్తమ ఫలితాలను రాబట్టడం, త్వరితగతిన పనిపూర్తిచేయడం... లాంటి లక్షణాలన్నీ గ్లోబల్ టెలికాం ఆపరేటర్స్ మనవారి మీద ఆధారపడేలా చేస్తున్నాయి. నెట్‌వర్క్ ఆధునికీకరణ, జాతీయ ఫైబర్ కేబుళ్ల విస్తరణ కార్యకలాపాల్లో వారిని కీలకం చేస్తున్నాయి.

## అభివృద్ధి వైపు... బోడోల ఓటు!




అస్సాం శాసనసభకు ఎల్లుండి ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నెలల తరబడిగా చేస్తున్న ప్రచారం ఫలితాలిస్తున్నట్లే కనిపిస్తోంది. ఇంతకాలం భాషాసంస్కృతులకే ప్రాధాన్యమిస్తూ వచ్చిన అస్సాం సమాజంలో మతం, వలసలు ఇప్పుడు బాగా చర్చనీయాంశాలవుతున్నాయి. దేశ విభజనకు ముందూ తరవాతా బంగ్లాదేశ్ నుంచి బెంగాలీ మాట్లాడే ముస్లింలు పెద్దయెత్తున అక్కడికి వలస వచ్చారు. వారి వలసలపై స్థానికంగా పెరిగిన వ్యతిరేకత, బోడోల డిమాండ్లు ఈ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయన్నది ఆసక్తికరం. దిగువ అస్సాంలోని అయిదు జిల్లాల్లో బోడోలతో పాటు గణనీయమైన సంఖ్యలో ముస్లింలు నివసిస్తున్నారు. బోడో గిరిజనులు రాష్ట్ర జనాభాలో సుమారు ఆరు శాతం ఉంటారు. బోడోల్యాండ్ భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద గిరిజన ప్రాంతంగా రక్షణ పొందుతోంది. ఈ ప్రాంతమంతా స్వయంపాలనా ప్రతిపత్తి గల బోడోల్యాండ్ ప్రాదేశిక పాలనా మండలి(బీటీసీ) కిందే ఉంది. అస్సాంలో కొన్నాళ్లుగా బెంగాలీ ముస్లింలపై వాదప్రతివాదాలు జరుగుతున్నప్పటికీ, ఆ సెగలు బోడోల్యాండ్‌కు తగిలినట్లు కనిపించట్లేదు. అక్కడ బోడోల ఆకాంక్షలే ప్రధాన ప్రచారాంశాలు అవుతున్నాయి.

### కేంద్రం నుంచి నిధుల కోసం...

ఒకప్పుడు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన బోడోలు 2003లో బోడోల్యాండ్ ప్రాదేశిక ప్రాంత జిల్లా(బీటీఏడీ) ఏర్పాటుతో సంతృప్తి పడాల్సి వచ్చింది. 2020లో బీటీఏడీ పేరు బోడోల్యాండ్ ప్రాదేశిక క్షేత్రం(బీటీఆర్)గా మారింది. తమకు నిధులు నేరుగా దిల్లీ నుంచి రావాలని తాము ఆశిస్తున్నట్లు బీటీసీ కౌన్సిలర్ ధనేశ్వర్ గోయరీ పేర్కొన్నారు. ఆయన బోడోల్యాండ్ పీపుల్స్ ఫ్రంట్(బీపీఎఫ్)కు చెందినవారు. నిరుడు సెప్టెంబరులో జరిగిన బీటీసీ ఎన్నికల్లో గవర్నర్ నామినేట్ చేసే ఆరు సీట్లు కాకుండా, మిగిలిన 40 స్థానాలకుగానూ బీపీఎఫ్ 28 చోట్ల విజయకేతనం ఎగురవేసింది. ప్రస్తుతం ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న ఈ పార్టీ గతంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది. కాగా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీటీఆర్‌లోని 15 అసెంబ్లీ స్థానాల్లో బీపీఎఫ్ 11 చోట్ల పోటీ చేస్తుంటే, భాజపా నాలుగు చోట్ల అభ్యర్థులను నిలిపింది. బీటీఆర్‌లో బీపీఎఫ్‌ను ఢీకొంటున్న మరో రాజకీయ శక్తి యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్(యూపీపీఎల్). ఇది రాష్ట్ర హోదా సాధన కంటే బోడోలకు ఆర్థిక, పాలనాధికారాలను ఎక్కువగా సాధించడంపై దృష్టి సారించింది. భాజపా మిత్రపక్షంగా ఉన్న యూపీపీఎల్ గత నెలలో విడిపోయి ఒంటరిగా బీటీఆర్‌లోని మొత్తం అసెంబ్లీ స్థానాల్లోనూ బరిలో దిగింది. తూర్పు కోక్రార్ఝర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, యూపీపీఎల్ నాయకుడు లారెన్స్ ఇస్లారీ కూడా బీటీసీకి కేంద్రమే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో బోడో ఉద్యమంలో పాల్గొని అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేయాలని గళమెత్తుతున్నారు. మరోవైపు, బీటీఆర్ పరిధిలో కాంగ్రెస్ 13 స్థానాల్లో అభ్యర్థులను నిలపగా, దాని మిత్రపక్షాలైన రైజోర్ దళ్, తృణమూల్ కాంగ్రెస్‌లు చెరో సీటులో పోటీ చేస్తున్నాయి. బోడోలు ఎక్కువగా కోక్రార్ఝర్, చిరాంగ్, బాక్సా, తాముల్పూర్, ఉదల్‌గురి జిల్లాల్లో కనపడతారు. అక్కడ వారితో పాటు ఆదివాసులు, రాజ్‌బొంగ్సీలు, నేపాలీలు, బెంగాలీ మాట్లాడే హిందువులు, ముస్లింలు కూడా నివసిస్తున్నారు. బోడో నాయకులంతా శాంతిని ఆశిస్తున్నారు కానీ, ఈ ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న శాంతి చాలా పెళుసైనదని వారి భావన. ఇది శాశ్వతంగా నిలవాలంటే బీటీసీ ద్వారా అభివృద్ధి సాధనకు అందరూ అంకితం కావాలి. తమకు కేంద్రం నుంచి సకాలంలో నిధులు అందినప్పుడే మహిళా సాధికారత, సమగ్ర అభివృద్ధి జరుగుతుందని బోడో నేతలు పేర్కొంటున్నారు. నిజానికి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బోడో మహిళలు కీలక పాత్రే పోషించారు. కొందరు ఆత్మబలిదానమూ చేశారు. నేటికీ ఈ ప్రాంత అభివృద్ధిలో స్త్రీలే ప్రధాన భూమిక వహిస్తున్నారు. వారిలో చాలామంది బోడో పురుషులకు భిన్నంగా భాజపా నాయకత్వంపై ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రశంసిస్తున్నారు. ఇది అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపవచ్చు.

### కొత్త కూటములు వస్తాయా?

బోడో సాయుధ పోరాట సమయాన్ని బోడోయేతరులు 'చీకటి కాలం'గా గుర్తుచేసుకుంటారు. ఆ రోజుల్లో స్వేచ్ఛగా బయట తిరిగే వీలుండేది కాదని స్థానిక ముస్లిం అధికారి ఒకరు చెప్పారు. ఇలాంటి అభిప్రాయమే చాలామంది బోడోయేతరుల్లో గూడుకట్టుకుపోయింది. 2003నాటి ఒప్పందంతో ఎట్టకేలకు బీటీఆర్ ఏర్పడి శాంతి పునరుద్ధరణ జరిగింది. అది శాశ్వతంగా నిలిచి ఉంటుందా అన్నదే ప్రధాన ప్రశ్న. ఈ నేపథ్యంలో 'బోడో ప్రజల ప్రయోజనాలకోసం అసెంబ్లీ ఎన్నికల తరవాత అధికారంలోకి వచ్చే ఏ పార్టీతోనైనా చెయ్యి కలుపుతాం. అది ఈరోజు భాజపా కావచ్చు, రేపు మరేదైనా పార్టీ కావచ్చు' అన్న ధనేశ్వర్ గోయరీ వ్యాఖ్యలు గమనార్హమైనవి. ఎలక్షన్ ఫలితాల సరళిని బట్టి అవసరార్థం అస్సాంలో అప్పటికప్పుడు కొత్త కూటములు తెరపైకి వచ్చినా ఎవరూ పెద్దగా ఆశ్చర్యపోనక్కర్లేదని గోయరీ మాటలే చెబుతున్నాయి.

## బీసీ వర్గాలకు ఎట్టకేలకు దక్కిన న్యాయం!




మార్చి 11న కీలక తీర్పును వెలువరించిన భారత సుప్రీంకోర్టు.. బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో ఒక పెద్ద అవరోధాన్ని తొలగించింది. క్రీమీలేయర్‌ను అన్వయించే అంశంపై స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు.. కొందరు ఉన్నతాధికారుల తప్పుడు వైఖరి కారణంగా ఇరవై రెండు యేళ్లుగా రిజర్వేషన్ల హక్కుకు దూరమైన బీసీ బిడ్డల హక్కులను సగౌరవంగా పునరుద్ధరించింది. కంటికి కనిపించని, న్యాయస్థానాల పరిశీలనకు చిక్కని కుల వివక్ష.. బడుగు వర్గాల అభ్యర్థుల విషయంలో అనేక విధాలుగా అమలవుతున్నది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. క్రీమీలేయర్‌ను నిర్ణయించడానికి, ఆదాయాన్ని గణించడానికి అనుసరించిన విభిన్న ప్రమాణాలను వివక్షగా పేర్కొన్న సుప్రీంకోర్టు.. ఓబీసీ అభ్యర్థుల క్రీమీలేయర్ స్థితిని నిర్ణయించడానికి తల్లిదండ్రుల ఆదాయమే ఏకైక ప్రమాణం కాదని పేర్కొంది.

గద్దలు తన్నుకుపోయే కుతంత్రం

నాటి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం కారణంగా.. దేశంలోని మెజారిటీ వర్గమైన బీసీలకు (జాతీయ స్థాయిలో ఓబీసీలు) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటిసారిగా రిజర్వేషన్లు దక్కాయి. వెనుకబడిన వర్గాలకు చేయూతను అందించిన పాపానికి వీపీ సింగ్ చివరికి తన ప్రధాన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 1993 నుండి ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినవి. ఆ తర్వాత 2004లో డీఓపీటీ అదే అంశంపై ఒక వివరణ లేఖని విడుదల చేసింది. దీని ద్వారానే.. బీసీల ఉద్యోగావకాశాలను గద్దలు తన్నుకు పోయే కుతంత్రానికి తెర తీయబడింది.

అక్కడే రిజర్వేషన్ హక్కుకు భంగం!

2004 అక్టోబర్ 14న, కేంద్రం జారీ చేసిన లేఖలో.. గ్రూపులు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల విషయంలో.. ఆయా సంస్థలలోని ఉద్యోగుల కేటగిరీలను ప్రభుత్వ సంస్థలలోని పోస్టులతో సమానత్వ మూల్యాంకనం చేయనట్లయితే, ఆదాయ సంపద పరీక్ష ఆధారంగా క్రీమీలేయర్ స్థితిని తప్పనిసరిగా నిర్ణయించాలని గుర్తించింది. వేతనాల నుండి వచ్చే ఆదాయం, ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయాన్ని (జీతాలు మరియు వ్యవసాయ భూమి మినహా) విడిగా అంచనా వేయాలని నిర్దేశించింది. ఇటు వేతన ఆదాయం కానీ.. అటు ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం కానీ.. వరుసగా మూడు సంవత్సరాలు నిర్దేశించిన పరిమితిని మించితే.. వారి పిల్లలు క్రీమీలేయరుగా పరిగణించబడ తారని పేర్కొన్నది. ఈ లేఖ కారణంగా.. క్రీమీలేయర్ నిర్ధారణ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు దక్కిన వెసలుబాటు.. గ్రూపులు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు దక్కకుండా పోయింది. ఆదాయాన్ని లెక్కించేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో జీతపు ఆదాయాన్ని పరి గణనలోకి తీసుకోవద్దన్నారు. అదే పీఎస్‌యూ, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగుల విషయంలో మాత్రం.. జీతపు ఆదాయాన్ని లెక్కించడం మొదలుపెట్టారు.. ఈ భేద భావం.. చాలా మంది బీసీ వర్గాల పిల్లలకు, రిజర్వేషన్ హక్కు దక్కకుండా చేసింది.

కేంద్ర వైఖరిపై సుప్రీం మొట్టికాయలు..

మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. వెనుక బడిన వర్గాల వారికి దక్కాల్సిన ప్రయోజనాలను ఓబీసీలలోని సామాజికంగా అభివృద్ధి చెందిన వర్గాలు కైవసం చేసుకోకుండా నిలువరించడం కోసమే క్రీమీలేయర్‌ను మినహాయించడం తప్ప.. అదే సామాజిక వర్గానికి చెందిన సమాన స్థానాల్లో ఉన్న సభ్యుల మధ్య కృత్రిమ వ్యత్యాసాలను సృష్టించడం కాదు. అని స్పష్టీకరించింది.

సమానులను అసమానులుగా పరిగణించి..

హేతుబద్ధమైన సమర్థన లేకుండా అదే వెనుకబడిన తరగతిలోని ఒక వర్గానికి ప్రతికూలతలు కలిగించే వ్యాఖ్యానాన్ని అవలంబించడం సమానులను అసమానులుగా పరిగణించడమేనని, అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రైవేట్ సంస్థలు, పీఎస్‌యూలు, బ్యాంకుల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు భిన్నంగా పరిగణించడం, దాని ఆధారంగా రిజర్వేషన్ అర్హతను నిర్ణయించడం వివక్షకు సమానం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆఫీస్ మెమోరాండంలో ప్రస్తావించిన అంశాల్లో ఏదైనా అస్పష్టత ఉంటే వివరణ లేఖల ద్వారా ఆ అస్పష్టతను తొలగించవచ్చు తప్ప.. ఆఫీసు మెమోరాండం ద్వారా దాఖలు పడిన హక్కుల ను ఆ తర్వాత ఇవ్వబడిన వివరణ లేఖ ద్వారా రద్దు పరచడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అంతిమంగా.. సదరు ఓబీసీ అభ్యర్థులను నాన్ క్రీమీ లేయర్‌గా పరిగణించాలని, వారికి దక్కాల్సిన ఉద్యోగాలను.. సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించి మరీ అందించాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

బీసీల ప్రయాణం సుదీర్ఘమే!

అర్హతలు సాధించిన బీసీ అభ్యర్థులు ఉన్నా సరే.. నాట్ ఫౌండ్ సూటబుల్ అనే నిబంధనను ఉపయోగించి.. బీసీలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను ఖాళీగానే ఉంచుతున్నారు. మరోవైపు మోడీ ప్రభుత్వం లాటరల్ ఎంట్రీ పద్ధతి ద్వారా రిజర్వేషన్ నిబంధనలు పక్కకు నెట్టేసి ఆధిపత్య వర్గాలకు చెందిన అభ్యర్థులతో ఉన్నత స్థానాలను నింపేస్తున్నది. మండల్ కమిషన్ అమలు ద్వారా 27% రిజర్వేషన్ల హక్కు బీసీ వర్గాలకు దక్కి నేటికీ 33 ఏళ్లు గడుస్తున్నా.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో నేటికీ 17 శాతం మాత్రమే బీసీ అభ్యర్థులు కొలువు తీరారు. ఉన్నత స్థాయి పదవుల్లో మరింత హీనంగా కేవలం నాలుగు శాతం బీసీ అభ్యర్థులే స్థానం సంపాదించగలిగారు. కంటికి కనిపించని, న్యాయస్థానాల పరిశీలనకు చిక్కని కుల వివక్ష.. బడుగు వర్గాల అభ్యర్థుల విషయంలో అనేక విధాలుగా అమల వుతున్నది. మనువు చేసిన అరాచకాలు మాసిపోవడానికి, దేశ ప్రజలకు సమన్యాయం దక్కడానికి.. ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా మిగిలి ఉందన్నది స్పష్టం.

# మళ్లీ తీసుకొచ్చింది.. కేవలం రూ. 1 కే నెలంతా అపరిమిత డేటా, కాల్స్.. ఈ అదిరిపోయే ఆఫర్ మీకోసమే!




తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను కోరుకునే వారికి దీూచీూ ఫ్రీడమ్ ప్లాన్ ఒక అద్భుతమైన ఎంపిక. ఏప్రిల్ నెలాఖరు వరకు మాత్రమే సమయం ఉన్నందున, ఆసక్తి గల వారు వెంటనే తమ సమీప కేంద్రాలను సందర్శించడం ఉత్తమం.. ప్రస్తుతం టెలికాం రంగంలో పోటీ ఆకాశాన్ని తాకుతోంది. ప్రైవేట్ టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలను పెంచుతున్న తరుణంలో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) సామాన్యులకు ఊరటనిచ్చే అద్భుతమైన ప్లాన్‌ను తీసుకువచ్చింది. గతంలో విశేష ఆదరణ పొందిన 'బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్' ను సంస్థ మళ్లీ అందుబాటులోకి తెచ్చింది.బీఎస్ఎన్ఎల్ తెలంగాణ తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సంచలన ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ విశేషం ఏమిటంటే, కేవలం రూ. 1 చెల్లిస్తే చాలు పూర్తి 30 రోజుల పాటు మీరు అపరిమిత సేవలను ఆస్వాదించవచ్చు. వినియోగదారులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా దీూచీూ ఈ నిర్ణయం తీసుకుంది.పెట్రోల్, డీజిల్ ధరల బాదుడు.. ఒక్కసారిగా రూ. 25 పెరిగిన డీజిల్ ధర.. పెట్రోల్‌పై రూ.7.41..!

**ఈ ప్లాన్ ద్వారా లభించే ప్రయోజనాలు:**

**రూ. 1 ప్లాన్‌ను ఎంచుకున్న వారికి ఈ క్రింది ప్రయోజనాలు అందుతాయి:**

**అపరిమిత కాల్స్: ఏ నెట్‌వర్క్‌కైనా ఉచితంగా అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు.**

**డేటా: ప్రతిరోజూ 2+B హై-స్పీడ్ డేటా లభిస్తుంది.**

**ఎస్సెమ్మెస్‌లు: రోజుకు 100 ూమీూలు ఉచితం.**

**వాలిడిటీ: ఈ ప్లాన్ గడువు 30 రోజులు.**

ఉచిత సిమ్: ఈ ఆఫర్‌లో భాగంగా కొత్త వినియోగదారులకు సిమ్ కార్డు కూడా ఉచితంగా అందజేస్తారు.

### ఎవరికి వర్తిస్తుంది?

ఈ ఆఫర్ అందరికీ అందుబాటులో లేదు. కేవలం కొత్త వినియోగదారులకు (చీవష జబర్‌శీఎవతీం) మాత్రమే ఈ సమ్మర్ స్పెషల్ ఆఫర్ వర్తిస్తుందని దీూచీూ స్పష్టం చేసింది. మీరు కొత్తగా దీూచీూ నెట్‌వర్క్‌లోకి చేరాలనుకుంటే ఇది ఒక సువర్ణావకాశం.

### గడువు ఎప్పటి వరకు?

ఈ 'ఫ్రీడమ్ ప్లాన్' పరిమిత కాలం పాటు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ ఆఫర్ ఏప్రిల్ 30, 2026 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది.

### ఆఫర్‌ను ఎలా పొందాలి?

ఈ క్రేజీ ఆఫర్‌ను సొంతం చేసుకోవాలనుకునే వారు తమకు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ (జూజ) లేదా అధీకృత రిటైలర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అక్కడ మీరు మీ వివరాలను అందించి రూ. 1 కే కొత్త కనెక్షన్ పొందవచ్చు. తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను కోరుకునే వారికి దీూచీూ ఫ్రీడమ్ ప్లాన్ ఒక అద్భుతమైన ఎంపిక. ఏప్రిల్ నెలాఖరు వరకు మాత్రమే సమయం ఉన్నందున, ఆసక్తి గల వారు వెంటనే తమ సమీప కేంద్రాలను సందర్శించడం ఉత్తమం.

# రూ. 60 లక్షల హోమ్ లోన్ 10 ఏళ్లలో ఇలా ఈజీగా తీర్చేయొచ్చు.. టెన్షన్‌తో పన్లేదిక







సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి సామాన్యులు తమ తాహతకు మించి హోం లోన్ తీసుకుని మరి ఇల్లు కొనుగోలు చేస్తారు. అయితే తలనొప్పిగా మారిన గృహ రుణాన్ని త్వరగా ఎలా తీర్చాలో.. వడ్డీని ఎలా ఆదా చేయాలో ఇప్పుడు తెలుసుకోండి. ఆ వివరాలు ఇలా.. సొంతంగా ఇల్లు కొనుగోలు చేయడం అనేది ఎంతోమంది జీవితకాలం కల. ఈ కలను నిజం చేసుకోవడానికి చాలామంది గృహ రుణాలు తీసుకుంటారు. అయితే, ఈ రుణ భారం కొన్నిసార్లు దశాబ్దాల పాటు వెంటాడవచ్చు. మరి గృహ రుణాలను సమర్థవంతంగా, తొందరగా ఎలా పూర్తి చేయాలో.. వడ్డీ మొత్తాన్ని గణనీయంగా ఎలా ఆదా చేయాలో ఇప్పుడు తెలుసుకోండి. 25 సంవత్సరాల గృహ రుణాన్ని కేవలం 10 సంవత్సరాలలోపు ఎలా ముగించవచ్చో బిజినెస్ నిపుణులు చెప్పారు. సాధారణంగా, 75 లక్షల రూపాయల గృహ రుణం 8 శాతం వడ్డీ రేటుతో 25 సంవత్సరాలకు తీసుకున్నప్పుడు, నెలవారీ ఈఎంఐ దాదాపు రూ. 58 వేలు అవుతుంది. ఈ టెన్యూర్‌లో వడ్డీ రూపంలోనే దాదాపు రూ. 98 లక్షలు చెల్లించాల్సి వస్తుంది. ఇది అసలు లోన్ మొత్తం కంటే ఎక్కువ. మరి వడ్డీని ఎలా తగ్గించుకుంటూ వెళ్లాలంటే.. లోన్ స్టార్ట్ అయిన మొదటి నెలల్లో జువీ×లో అధిక భాగం వడ్డీకే వెళుతుంది. ప్రిన్సిపల్ మొత్తానికి చాలా తక్కువ మొత్తం జమ అవుతుంది. ఉదాహరణకు, మొదటి నెలలో 58,000 రూపాయల జువీ×లో 50,000 రూపాయలు వడ్డీకి, కేవలం 7,886 రూపాయలు మాత్రమే ప్రిన్సిపల్‌కు వెళుతుంది.

### ఈ అధిక వడ్డీ భారాన్ని తగ్గించడానికి మూడు రూల్స్ ఇలా..

1. ప్రతి సంవత్సరం ఒక అదనపు జువీ× చెల్లించడం:

ప్రతి 12 నెలల తర్వాత 13వ నెలలో ఒక అదనపు జువీ×(అంటే ఒక నెలలో రెండు జువీ×ం) చెల్లించడం ద్వారా గణనీయమైన ప్రయోజనం ఉంటుంది. ఈ వ్యూహంతో, 98 లక్షల రూపాయల వడ్డీ సుమారు 76-77 లక్షల రూపాయలకు తగ్గుతుంది. అంటే దాదాపు 12 లక్షల రూపాయలు ఆదా అవుతాయి. రుణ కాలపరిమితి 25 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల 3 నెలలకు (243 నెలలు) తగ్గుతుంది. ఇది ఐదు సంవత్సరాల ఆదాకు సమానం. ఏటా జీతాలు పెరిగినందున, ద్రవ్యోల్బణం కారణంగా స్థిరమైన జువీ× భారం తగ్గుతుంది. కాబట్టి, ఒక అదనపు జువీ× చెల్లించడం అనేది దీర్ఘకాలంలో పెద్ద భారం అనిపించదు.

### 2. ప్రతి సంవత్సరం రెండు అదనపు జువీ×ం చెల్లించడం:

ఇంకా ఎక్కువ ఆదా చేయాలనుకుంటే, ప్రతి సంవత్సరం రెండు అదనపు జువీ×ం చెల్లించడం మంచిది. దీని వల్ల 98 లక్షల వడ్డీ 64 లక్షల రూపాయలకు తగ్గుతుంది. అంటే 34 లక్షల రూపాయల భారీ మొత్తం ఆదా అవుతుంది. లోన్ కాలపరిమితి 15 నుండి 16 సంవత్సరాలకు(207 నెలలు) తగ్గుతుంది. ఇది దాదాపు 9-10 సంవత్సరాల ఆదాకు సమానం. ఈ విధంగా, ఇంటి లోన్ త్వరగా తీరడమే కాకుండా, మిగిలిన డబ్బును ఇతర పెట్టుబడులకు ఉపయోగించుకోవచ్చు.

### 3. ప్రతి సంవత్సరం జువీ× మొత్తాన్ని 10 శాతం పెంచడం:

EMI మొత్తాన్ని ప్రతి సంవత్సరం 5 శాతం లేదా 10 శాతం పెంచుకుంటూ వెళ్లడం మరో మంచి పద్ధతి. ఉదాహరణకు, మొదటి 12 నెలలు 58,000 రూపాయలు చెల్లించి, ఆ తర్వాత ప్రతి సంవత్సరం జువీ×ని 10 శాతం పెంచుకుంటే, లోన్ కేవలం 116 నెలల్లో, అంటే సుమారు 9.5 సంవత్సరాలలో పూర్తవుతుంది. ఇది 25 సంవత్సరాల లోన్‌ను 10 సంవత్సరాలలోపు తీర్చాలనే కలను నిజం చేస్తుంది.

# డీమార్ట్‌కు వెళ్లేవాళ్లకు ఈ విషయం తెలిస్తే అవాక్కవుతారు.. రాధాకిషన్ దమానీనా మజాకా..!




ఒక చిన్న కిరాణా దుకాణంలా మొదలై, నేడు భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ సామ్రాజ్యాల్లో ఒకటిగా ఎదగడానికి కారణం రాధాకిషన్ దమానీ క్రమశిక్షణతో కూడిన వ్యాపార శైలి, కస్టమర్లకు "తక్కువ ధర" అనే నమ్మకాన్ని కలిగించడం. అయితే డీమార్ట్ కువెళ్లే వాళ్లకు ఈ విషయం తెలిస్తే అవాక్కవుతారు..ఐ-మ్ఖితీ: భారతదేశంలో రిటైల్ రంగం అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు డీమార్ట్ (ఐ-మ్ఖితీ). సామాన్యుడికి తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను అందిస్తూ అంచలంచెలుగా ఎదిగిన ఈ సంస్థ. తాజాగా ఒక భారీ మైలురాయిని అధిగమించింది. దేశవ్యాప్తంగా తన 500వ స్టోర్‌ను ప్రారంభించి సరికొత్త చరిత్ర సృష్టించింది.

### 24 ఏళ్ల అద్భుత ప్రస్థానం

అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ కంపెనీ కింద ప్రముఖ వ్యాపారవేత్త రాధాకిషన్ దమానీ 2002లో ముంబైలోని పొవాయ్‌లో మొదటి డీమార్ట్ స్టోర్‌ను ప్రారంభించారు. కేవలం ఒకే ఒక స్టోర్‌తో మొదలైన ఈ ప్రయాణం.. ఇప్పుడు 500 స్టోర్లకు చేరుకోవడం విశేషం. ఈ 24 ఏళ్ల కాలంలో డీమార్ట్ తన వినియోగదారుల నమ్మకాన్ని ఏమాత్రం కోల్పోకుండా నిలకడగా వృద్ధి చెందుతూ వచ్చింది.

### విజయ రహస్యం: తక్కువ ధరఎక్కువ ఆదా:

డీమార్ట్ సక్సెస్ కావడానికి ప్రధాన కారణం వారి 'లో కాస్ట్' మోడల్.

భారీ డిస్కౌంట్లు: ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకే వస్తువులను విక్రయించడం డీమార్ట్ ప్రత్యేకత. స్వంత ప్రాంగణాలు: చాలా వరకు స్టోర్లను అద్దెకు తీసుకోకుండా, సొంతంగా కొనుగోలు చేయడం వల్ల అద్దె ఖర్చులు తగ్గి ఆ లాభాన్ని కస్టమర్లకు డిస్కౌంట్ల రూపంలో అందిస్తారు. పేమెంట్ సిస్టమ్: సప్లయర్లకు వెంటనే నగదు చెల్లించడం ద్వారా వారి వద్ద నుండి తక్కువ ధరకు సరుకులను సేకరిస్తారు. విస్తరణ, ఉపాధి: మహారాష్ట్రలో ప్రారంభమైన డీమార్ట్, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాల్లో విస్తరించింది. 500 స్టోర్ల మైలురాయిని చేరుకోవడం ద్వారా వేలాది మందికి నేరుగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

### భవిష్యత్తు ప్రణాళికలు:

కేవలం ఫిజికల్ స్టోర్స్ మాత్రమే కాకుండా, 'డీమార్ట్ రెడీ' (D-Mart Ready) ద్వారా ఆన్‌లైన్ రంగంలో కూడా తన ముద్ర వేస్తోంది. రాబోయే రోజుల్లో టైర్-2, టైర్-3 నగరాల్లో కూడా భారీగా స్టోర్లను ఏర్పాటు చేసేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ఒక చిన్న కిరాణా దుకాణంలా మొదలై, నేడు భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ సామ్రాజ్యాల్లో ఒకటిగా ఎదగడానికి కారణం రాధాకిషన్ దమానీ క్రమశిక్షణతో కూడిన వ్యాపార శైలి, కస్టమర్లకు "తక్కువ ధర" అనే నమ్మకాన్ని కలిగించడం. డీ-మార్ట్ ఒకేసారి దేశమంతా స్టోర్లు తెరవదు. మొదట ఒక ప్రాంతాన్ని (ఉదాహరణకు ముంబై లేదా హైదరాబాద్) ఎంచుకుని, అక్కడ ఒక స్టోర్ విజయవంతం అయ్యాక, దానికి దగ్గరలోనే మరిన్ని స్టోర్లు తెరుస్తుంది. దీనివల్ల ట్రాన్స్‌పోర్ట్, సప్లై చైన్ ఖర్చులు బాగా తగ్గుతాయి. అలాగే సేల్ ముఖ్యం: ఇతర సూపర్ మార్కెట్లు కంపెనీల నుండి "షెల్ఫ్ స్పేస్" (వస్తువులను ముందు ఉంచడానికి) కోసం డబ్బులు తీసుకుంటాయి. కానీ డీ-మార్ట్ అలాంటివి తీసుకోదు. ఏ వస్తువు కస్టమర్లకు తక్కువ ధరకు వస్తుందో, ఏది ఎక్కువగా అమ్ముడవుతుందో దానికే ప్రాధాన్యత ఇస్తుంది.

# పసిడి ప్రేమికులకు శుభవార్త.. ఏకంగా రూ.54,686 వరకు పడిపోయిన బంగారం ధర.. ఇంకా తగ్గుతుందా?











బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. ఒకనొక సమయంలో తులం బంగారం ధర ఏకంగా 2 లక్షల వరకు వెళ్లగా, ప్రస్తుతం 25 శాతం వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం బంగారం ధరలు దిగి రావడం శుభవార్తే అయినప్పటికీ రానున్న రోజుల్లో ధరలు మరింతగా పెరుగుతాయా? అనే సందేహంలో ఉన్నారు వినియోగదారులు..

గత కొంతకాలంగా ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు ఒక్కసారిగా దిగివస్తున్నాయి. పెట్టుబడిదారులు, సామాన్యులకు ఇది ఊరటనిచ్చే అంశం. తన గరిష్ట ధర (ూాశ్రీశ్రీ-అఎవ ఎఅస్త్రష్ట) తో పోల్చుకుంటే బంగారం ధరలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి.

**1 / 5**

అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, దేశీయంగా డిమాండ్ తగ్గడం వల్ల బంగారం ధరలు పతనమయ్యాయి. గతంలో నమోదైన గరిష్ట స్థాయిలతో పోలిస్తే, ప్రస్తుతం ధరలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చే దిశగా అడుగులు వేస్తున్నాయి. గరిష్ట ధరల నుండి సుమారు ఒక భారీ మొత్తంలో తగ్గుదల నమోదైనట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం 22 క్యారెట్ల, 24 క్యారెట్ల బంగారం ధరలు ప్రధాన నగరాల్లో స్థిరంగా ఉన్నప్పటికీ, గత నెలతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి.

**2 / 5**

ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు: అంతర్జాతీయ మార్కెట్: ప్రపంచవ్యాప్తంగా డాలర్ విలువ పెరగడం వల్ల బంగారంపై ఒత్తిడి పెరిగి ధరలు తగ్గుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకునే నిర్ణయాలు బంగారం ధరలపై నేరుగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అలాగే పెళ్లిళ్ల సీజన్ ముగియడం లేదా డిమాండ్ తగ్గడం వల్ల కూడా మార్కెట్లో ధరలు నియంత్రణలో ఉంటున్నాయి.

**3 / 5**

ఇదిలా ఉండగా, యుద్ధం ప్రారంభం కావడానికి ముందు బంగారం ధర చాలా ఎక్కువగా ఉండేది. ఒకానొక సమయంలో బంగారం ధర ఎంతగా పెరిగిందంటే అది సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది. సోమవారం (ఏప్రిల్ 6)న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,50,000 వరకు ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధర మరింత తగ్గే అవకాశం ఉంది.

**4 / 5**

ఇప్పుడు మీరు బంగారం ధర సర్వకాలిక గరిష్ఠ స్థాయిని చూస్తే, బంగారం ఎంత చౌకగా మారిందో మీకు అర్థమవుతుంది. ఒకనొక సమయంలో అంటే గతంలో బంగారం ధర గరిష్ఠ స్థాయి 10 గ్రాములకు రూ. 2,02,984 వరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇప్పుడు చూస్తే, బంగారం దాని గరిష్ఠ స్థాయితో పోలిస్తే ఏకంగా 25 శాతం చౌకగా మారింది. గణాంకాల ప్రకారం, బంగారం దాని సర్వకాలీన గరిష్ఠ స్థాయితో పోలిస్తే ప్రతి 10 గ్రాములకు ఏకంగా రూ. 54,686 వరకు పడిపోయింది. ఇక దేశీయంగా ఏప్రిల్ 6వ తేదీన రాత్రి 11 గంటల సమయానికి తులం బంగారం ధరపై 270 రూపాయల వరకు తగ్గి రూ.1,50,660కి కి చేరుకుంది.

# జియో సంచలనం.. రూ. 339కే నెలంతా అపరిమిత సేవలు.. రూ.35,000 విలువైన జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్ ఉచితం!
















సాధారణంగా జియోలో రీఛార్జ్ చేయాలంటే 28 రోజుల వ్యాలిడిటీ ఉండే ప్లాన్స్‌తో మొదలవుతుంది. అయితే ఇప్పుడు చౌకైన ప్లాన్‌తోనే నెల మొత్తం అంటే 31 రోజుల పాటు వ్యాలిడిటీతో అందిస్తోంది. అంతేకాదు రూ.35,000 విలువైన జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా అందిస్తోంది..

టెలికాం రంగంలో తనదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్న రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం మరో సంచలన ప్లాన్‌ను ప్రకటించింది. కేవలం తక్కువ ధరకే అపరిమిత డేటా, కాల్స్ అందించడమే కాకుండా, ఊహించని రీతిలో భారీ విలువైన డిజిటల్ సేవలను ఉచితంగా అందిస్తోంది.

**1 / 5**

రూ.339 ప్లాన్ విశేషాలు: సాధారణంగా నెలవారీ ప్లాన్లు 28 రోజుల వ్యాలిడిటీతో వస్తాయి. కానీ ఈ కొత్త ప్లాన్ పూర్తి క్యాలెండర్ నెల (31 రోజులు) పాటు అందుబాటులో ఉంటుంది. అంటే 28 రోజులకు బదులుగా నెలలో ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజుల వ్యాలిడిటీ ఉంటుంది.

**2 / 5**

డేటా: ప్రతిరోజూ 1.5 +B హై-స్పీడ్ డేటా లభిస్తుంది. అలాగే ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్స్ (Unlimited Calls) చేసుకోవచ్చు. ఇక ఎస్ఎంఎస్‌ల విషయానికొస్తే రోజుకు 100ూమీూలు ఉచితం. అంతేకాదు అదనంగా రూ.14.95 విలువైన టాక్ టైమ్ బ్యాలెన్స్ కూడా ఖాతాలో జమ అవుతుంది.

**3 / 5**

భారీ ఉచిత ఆఫర్లు: ఈ ప్లాన్ ధర తక్కువైనప్పటికీ, ఇందులో లభించే అదనపు ప్రయోజనాలు మాత్రం అత్యంత విలువైనవి. గూగుల్ జెమిని ప్రో సుమారు రూ. 35,100 విలువైన గూగుల్ జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్‌ను ఏకంగా 18 నెలల పాటు ఉచితంగా పొందవచ్చు. ఇది వినియోగదారులకు ఒక గొప్ప వార్త.

**4 / 5**

భారీ క్లౌడ్ స్టోరేజ్: మీ ఫోటోలు, వీడియోలు భద్రపరుచుకోవడానికి 5000 క్లౌడ్ స్టోరేజ్ సౌకర్యాన్ని జియో కల్పిస్తోంది. నానో బనానా అత్యాధునిక ఇమేజ్, క్రియేటివ్ టూల్ అయిన 'నానో బనానా' సేవలకు కూడా ఈ ప్లాన్ ద్వారా యాక్సెస్ లభిస్తుంది. అలాగే జియో టీవీ జియో ఏఐ క్లౌడ్ వంటి యాప్స్ ఉచితంగా వాడుకోవచ్చు. డేటా, కాలింగ్‌తో పాటు, ఏఐ సేవలను, భారీ స్టోరేజీని కోరుకునే వారికి ఈ రూ.339 ప్లాన్ ఒక వరం లాంటిది. ముఖ్యంగా విద్యార్థులు, టెక్ ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

## పిట్టల ఎల్లయ్యపల్లిలో

# రూ.35 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం...

ప్రభుత్వ విప్ విజయరమణ రావు చేతుల మీదుగా శంకుస్థాపన...



**ఓదెల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట్ల విజయరమణ రావు ఘనంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ పనులు స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రారంభానికి ముందు శిలాఫలకాన్ని ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# జడ్చర్లలో సీఐగా కే. మహేష్ బాధ్యతల స్వీకారం...



**జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కే. మహేష్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీసు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి తన విధుల పట్ల నిబద్ధతను వ్యక్తం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ గారిని కలిసిన కే. మహేష్, తన సేవా వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జడ్చర్ల రూరల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతో పాటు, చట్ట పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఇంతకు ముందు జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన నాగార్జున గౌడ్‌ను మహబూబ్‌నగర్ సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఆయన సేవలను గుర్తిస్తూ పోలీసు శాఖ అధికారులు అభినందనలు తెలిపారు.కే. మహేష్ 2012 బ్యాచ్‌కు చెందిన అధికారి. తన సేవా ప్రయాణంలో సూర్యాపేట, నల్గొండ ప్రాంతాల్లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు. 2023లో ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన అనంతరం సూర్యాపేట ఎస్‌బీఐ మరియు కొల్లాపూర్ ప్రాంతాల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవంతో ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే సామర్థ్యం ఆయనకు ఉందని సహచర అధికారులు పేర్కొంటున్నారు.జడ్చర్ల వంటి ప్రాధాన్య ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, స్థానికంగా చట్టం-శాంతి భద్రతల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కే. మహేష్ తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందిస్తూ, పోలీసు ప్రజల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేయడం తన లక్ష్యమని వెల్లడించారు.ఈ నియామకంతో జడ్చర్ల రూరల్ పరిధిలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీఐ సాధన కమిటీ రాష్ట్రస్థాయి అవగాహన

# సదస్సు విజయవంతం...




**మంథని//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** సమాచార హక్కు చట్టంపై (ఆర్టీఐ) రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా ఘనంగా నిర్వహించారు. ఆర్టీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య స్రవంతి అధ్యక్షత వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు శ్రీనివాస్ భూపాల్ తదితర కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.సదస్సులో మాట్లాడిన డాక్టర్ చంటి ముదిరాజ్, గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి ఒక్కరికి ఆర్టీఐ చట్టంపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆర్టీఐ చట్టం ద్వారా ప్రతి పౌరుడికి ప్రభుత్వ సమాచారం పొందే హక్కు ఉండటంతో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సదస్సులో ఆర్టీఐ దరఖాస్తు ఎలా ఇవ్వాలి, సమాచారం పొందడంలో ఎదురయ్యే సమస్యలు, అధికారులు సమాచారం ఇవ్వనప్పుడు కమిషన్ దృష్టికి ఎలా తీసుకురావాలి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పాల్గొన్న సభ్యులు ఆర్టీఐ చట్టంపై అవగాహన పెంపొందించుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమానికి తమిళ సినీ నటుడు కిరణ్, మల్లం వెంకటేశం గౌడ్ (జాతీయ ప్రధాన కార్యదర్శి), గోపి నందన్ కట్టెకోల (జాతీయ ఉపాధ్యక్షులు), తోట శ్రీనివాస్ (జాతీయ కార్యదర్శి), వంగల వివేకానంద్ (జాతీయ సహాయ కార్యదర్శి), పాండ్రాల రాజు (పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి), ఆర్ల సనీల్ (పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు), కల్వల యశ్వంత్ (జిల్లా అధికార ప్రతినిధి), మిట్ట సాయికృష్ణ (జిల్లా కో కన్వీనర్), బొమ్మర్ల సునీల్ (మంథని ప్రధాన కార్యదర్శి), పులి మధుకర్ (రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఆర్టీఐ సాధన కమిటీ సభ్యులు హాజరై సదస్సును విజయవంతం చేశారు.

# శివాలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ..

పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి..



**ఓదెల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో ఉన్న రాజరాజేశ్వర శివ పంచాయతన క్షేత్రం (శివాలయం) 11వ ఏకాదశ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు.ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. ఆధ్యాత్మికత మన జీవితాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, భక్తులతో కలిసి శివార్చనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వార్షికోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఎంపీ ల్యాండ్స్ నిధులతో దివ్యాంగులకు

# ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్ల పంపిణీ...



**నాగర్ కర్నూల్ టౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** దివ్యాంగుల సంక్షేమం, వారి జీవనోపాధి మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలైన దివ్యాంగులకు స్వయం సమర్థత కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. రోజువారీ జీవనంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ఈ ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. దివ్యాంగులు కూడా ఇతరుల్లాగే స్వతంత్రంగా తమ పనులు చేసుకునే స్థాయికి రావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 9 మంది లబ్ధిదారులకు రూ.12 లక్షల 31 వేల వ్యయంతో ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ ట్రైసైకిళ్లు లబ్ధిదారుల ప్రయాణ సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయని అధికారులు తెలిపారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ట్రైసైకిళ్లు అందజేశారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరుతల రామాయణ పట్టాభిషేక మహోత్సవం...



**కాల్వశ్రీరాంపూర్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** పెద్దపల్లి నియోజకవర్గం కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట గ్రామంలో శ్రీ రామగిరి రామాంజనేయ చిరుతల రామాయణ భజన మండలి ఆధ్వర్యంలో చిరుతల రామాయణ పట్టాభిషేక మహోత్సవం ఈ నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మహోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డిని పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఐదు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ప్రతిరోజూ భజనలు, ప్రత్యేక పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీరాముని ఆశీర్వాదాలు పొందాలని కోరారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్తులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్మూలన సూపర్వైజర్‌కు

# ఉత్తమ ప్రశంసా పత్రం ప్రదానం...



**నాగర్ కర్నూల్/ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలనలో విశిష్ట సేవలు అందించిన సూపర్వైజర్ శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. నాగర్ కర్నూల్ తాలూకాలోని ఐదు మండలాలకు క్షయ వ్యాధి నిర్మూలన సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం నిర్వహించారు.జిల్లా ఉపవైద్యాధికారి కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. క్షయ వ్యాధి నియంత్రణలో శ్రీనివాస్ చేసిన కృషిని ప్రజాప్రతినిధులు అభినందిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తన పరిధిలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం మరింత కృషి చేస్తానని, ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు సమగ్రంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజల్లో వ్యాధి పట్ల అవగాహన పెంచడం ద్వారా నిర్మూలన సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సత్కారం ద్వారా వైద్య సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలని నాయకులు పిలుపునిచ్చారు.

# బిజినేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మిద్దె రాములు...



**నాగర్ కర్నూల్ టౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజినేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిద్దె రాములను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిద్దె రాములు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. యువత, మహిళలు, రైతులను పార్టీతో కలిపే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి...





**గోదావరిఖనిటౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నగర శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డిగ్రీ కళాశాల రాజీవ్ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున ఆటోను కార్ ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం, రామగుండం ముబారక్‌నగర్‌కు చెందిన ఎండీ ఇస్మాయిల్ (40) తన ఆటోలో ఎన్టీపీసీ నుంచి గోదావరిఖని బస్టాండ్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఆటోలో బిజిలీ రాధ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కూడా ఉన్నారు. ఇదే



సమయంలో కళ్యాణ్‌నగర్‌కు చెందిన బొంకూరి పవన్ కుమార్ తన మిత్రులు చిరంజీవి, రాజేష్‌లతో కలిసి స్విఫ్ట్ డిజైర్ కారులో హైదరాబాద్ నుంచి వస్తూ, డిగ్రీ కళాశాల సమీపంలో వెళ్తున్న ఆటోను వెనుక నుంచి ఢీకొట్టాడు.ఈ ఢీకొనడంతో ఆటో, కారు రెండూ అదుపుతప్పి రహదారిపై బోల్తా పడ్డాయి. ప్రమాదంలో ఆటో నడుపుతున్న ఇస్మాయిల్ ఎగిరి రోడ్డుపై పడగా, అతని తల రహదారి పక్కన ఉన్న డివైడర్‌కు బలంగా తగిలింది. తీవ్ర రక్తస్రావంతో ఇస్మాయిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆటోలో ప్రయాణిస్తున్న బిజిలీ రాధకు తలకు గాయాలు కాగా, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. కారులో ఉన్న పవన్ కుమార్, చిరంజీవి, రాజేష్‌లకు స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి.మృతుడు ఇస్మాయిల్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబంలో విషాదం నెలకొంది. మృతుడి సోదరుడు ఎండీ ఇబ్రహీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి పవన్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నామాపూర్ గ్రామంలో

# పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం...




**రాజన్నసిరిసిల్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలోని నామాపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్. గణేష్ నాయకత్వం వహించారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డైల్ 112 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్ చేసిన వెంటనే పోలీసు బృందం వేగంగా స్పందించి ఘటన స్థలానికి చేరుకుని సహాయం అందిస్తుందని వివరించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ సేఫ్ యాప్ ఉపయోగాలను ఎస్ఐ వివరించారు. ప్రయాణ సమయంలో మహిళలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లోకి వచ్చే అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయకుండా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్ఐ గణేష్ పేర్కొన్నారు.

## మహిళలకు రూ.2000- యువతకు

# ఉద్యోగాలు బంగాల్ కాంగ్రెస్ ఎన్నికల హామీలు

మహిళలకు పోస్ట్-గ్రాడ్యుయేషన్ స్థాయి వరకు ఉచిత విద్య- ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను ఏడాదిలోపు భర్తీ చేస్తాం- బంగాల్ అసెంబ్లీ వేళ మ్యానిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ

అసెంబ్లీ ఎన్నికల వేళ బంగాల్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ భారీ హామీలు ప్రకటించింది. బంగాల్‌లో అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ఖర్గే తెలిపారు. విద్యార్థినులకు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. దీనికయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ఖర్గే పేర్కొన్నారు. సన్నకారు, భూమిలేని రైతులకు ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. వ్యవసాయ అవసరాల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ఖర్గే స్పష్టం చేశారు. 'యువ సమ్మాన్' పథకం కింద ప్రభుత్వంలో ఉన్న ఖాళీ పోస్టులను ఏడాదిలోగా భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. బంగాల్‌లోని ప్రతి జిల్లాలో కృత్రిమ మేధ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఖర్గే వెల్లడించారు.

## తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచిత కోడెల పంపిణీ...

### కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ...

వేములవాడ//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులకు కోడెలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో కోడెమొక్కు చెల్లించే ప్రత్యేక సంస్కృతి దేశంలో ఎక్కడా కనిపించదని పేర్కొన్నారు. భక్తులు తమ కోరికలు నెరవేరిన అనంతరం స్వామివారికి కోడెలను సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వివరించారు. ఇలా సమర్పించిన కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తూ, వారి వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఉచిత కోడెల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, దేవదాయశాఖ అధికారుల సమన్వయంతో ఈ పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారికి కోడెలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. రాజన్న ప్రసాదంగా అందుకున్న కోడెలను రైతులు తమ వ్యవసాయ పనుల్లో ఉపయోగించుకోవడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. అధికారులు సమయానుకూలంగా కోడెల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తారని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కోడెల సంరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గోశాలలో షెడ్డు నిర్మాణం, సీసీ రోడ్లు సహా అన్ని వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే 40 ఎకరాల్లో అధునాతన గోశాల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నబోనాల శివారులో చిరుతపులి భయం

### పశువుల మందపై చిరుతపులి దాడి..

### దూడను బలి తీసుకున్న చిరుతపులి...

రాజన్నసిరిసిల్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో మరోసారి చిరుతపులి సంచారం కలకలం రేపింది. పట్టణంలోని 10వ వార్డు చిన్నబోనాల శివారులో మంగళవారం తెల్లవారు జామున జరిగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. చిన్నబోనాల గ్రామానికి చెందిన రైతు బోనాల ముత్యంరాజు పశువుల మందపై చిరుతపులి దాడి చేయడంతో సుమారు రూ.30 వేల విలువ గల పెయ్య దూడ అక్కడికక్కడే మృతి చెందింది. పశుపోషణే ప్రధాన జీవనాధారంగా ఉన్న రైతుకు ఈ ఘటన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఉదయం ఘటన స్థలాన్ని గమనించిన గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై 10వ వార్డు కౌన్సిలర్ బొల్గం వైష్ణవి నాగరాజు స్పందిస్తూ, బాధిత రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారులు తక్షణమే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో పట్టణ శివార్లలో అడవి జంతువుల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. రైతులు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. చిరుత పులి సంచారం పట్ల భయాందోళన వ్యక్తం చేస్తున్న చిన్నబోనాల పరిసర ప్రాంత ప్రజలు, అధికారులు వెంటనే చర్యలు తీసుకుని జంతువును పట్టుకోవాలని లేదా అడవిలోకి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాంతంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

### అహ్మదాబాద్‌ముంబై వందేభారత్‌లో

## ఆహారంపై ఆందోళన..

### పురుగు బయటపడటంతో ప్రయాణికుల ఆగ్రహం...

### ఆహారం తయారీ సంస్థకు రూ.10 లక్షల జరిమానా...







తెలంగాణబ్యూరో//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): వందేభారత్ రైళ్లలో ప్రయాణికులకు అందించే ఆహారం నాణ్యతపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పలు సందర్భాల్లో నాసిరకం, శుభ్రతలేని ఆహారం అందిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న తరుణంలో తాజాగా అహ్మదాబాద్ నుంచి ముంబైకి వెళ్తున్న వందేభారత్ రైలులో ఒక ప్రయాణికుడికి అందించిన ఆహారంలో పురుగు కనిపించడం కలకలం రేపింది. ఆదిత్య దిద్వానియా అనే ప్రయాణికుడు వందేభారత్ రైలులో ప్రయాణిస్తూ ఉండగా, అతనికి సర్వ్ చేసిన ఆహారం తింటుండగా మధ్యలో పురుగు కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. ఇదే సమస్య తనతో పాటు అదే కోచ్‌లో ఉన్న మరో ప్రయాణికుడికి కూడా ఎదురైనట్లు అతడు వెల్లడించాడు. ఈ ఘటనతో కోచ్‌లో ఉన్న ఇతర ప్రయాణికులు కూడా ఆహారం తీసుకోవడానికి నిరాకరించినట్లు తెలిపాడు. ఈ ఘటనను వీడియో రూపంలో రికార్డ్ చేసిన ఆదిత్య, తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్ అయింది. వీడియోలో ఆహారంలో పురుగు స్పష్టంగా కనిపించడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందేభారత్ వంటి ప్రీమియం రైలులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై స్పందించిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌టీసీ), ఘటనపై వెంటనే విచారణ చేపట్టింది. బాధిత ప్రయాణికుడు ఆదిత్య దిద్వానియా నుంచి వివరాలు సేకరించిన అధికారులు, సంబంధిత ఫుడ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకున్నారు. ఆహార నాణ్యతలో లోపాలు ఉన్నట్లు తేలడంతో కాంట్రాక్టర్‌కు భారీ జరిమానా విధించినట్లు ఐఆర్‌టీసీ వెల్లడించింది. ప్రయాణికుల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా వందేభారత్ వంటి అత్యాధునిక రైళ్లలో ఆహార నాణ్యతను కట్టుదిట్టంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు అభిప్రాయ పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడు నరసింహ యాదవ్ తల్లి మృతి...

### కావేరమ్మపేటలో అంజమ్మ పార్తివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు...



జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నరసింహ యాదవ్ మాతృమూర్తి అంజమ్మ మరణం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం కావేరమ్మపేటలోని నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, అంజమ్మ పార్తివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహ యాదవ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ అపార దుఃఖాన్ని తట్టుకునే మనోబలాన్ని కల్పించాలని దేవుడిని ప్రార్థించారు. అంజమ్మ మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## జడ్చర్ల మండలం గంగాపూర్‌లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం...

### రైతులకు మద్దతు ధరలు అందేలా చర్యలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి...

### మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా విక్రయానికి అవకాశం...



జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): జడ్చర్ల మండలంలోని గంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునేలా ఈ కొనుగోలు కేంద్రాలు ఉపయోగ పడతాయని ఆయన తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ మక్కలను విక్రయించుకునేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు...

### పెండింగ్ కేసులపై సీపీ అంబర్ కిషోర్ ఝా సమగ్ర సమీక్ష...

### వేగవంతమైన దర్యాప్తుకు అధికారులకు కీలక ఆదేశాలు...



గోదావరిఖని//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు ప్రగతి, వారెంట్ల అమలు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించిన సీపీ, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా న్యాయవ్యవస్థతో సమన్వయం పెంచాలని, కేసుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణ, కేసుల ఛేదనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, నేరస్తులను పట్టుకునేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తరచూ చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని ఆదేశించారు. చోరీలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో కెమెరాల వ్యవస్థను విస్తరించాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌తో పాటు సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం...

### సిరిసిల్లలో పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు...



రాజన్నసిరిసిల్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు చేపట్టిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం మంగళవారం ఉదయం విస్తృతంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సిక్ వాడ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా నార్కోటిక్ డాగ్స్ సహాయంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్వీర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి సుమారు 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో కీలకంగా మారనున్నాయని పోలీసులు తెలిపారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ద్వారా కొత్తగా ప్రాంతాల్లోకి వచ్చే వ్యక్తుల వివరాలు సేకరించడం, అనుమానాస్పద కదలికలను గుర్తించడం సులభమవుతుందని డిఎస్పీ నాగేంద్రచారి పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులతో సహకరించి తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని చదువుపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కాలనీల్లో భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐలు శ్రీకాంత్, ఉపేందర్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ చర్యలు స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా శాంతి భద్రతల పరిరక్షణకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

## పోలీసులు అధికార పార్టీ తొత్తులా..?

### దొంగచాటుగా అర్ధరాత్రి కూల్చివేతలు ఎందుకు..?

### అశోక్ థియేటర్ తర్వాత

### పోచమ్మ మైదానం అసలు ప్లాన్ ఏంటి..?

### రామగుండంలో ఎక్కడ చుసిన కూల్చివేతలేనా...

### లేక అభివృద్ధి ఏమైనా ఉందా...?

### కూల్చివేతల బాధితులకు

### బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది...?

### కూల్చివేతలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్

### ఠాకూర్ మక్కాన్సింగ్ బాధ్యత వహించాలి...

### బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్...





గోదావరిఖని//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): గోదావరిఖని పట్టణంలో కూల్చివేతల వివాదం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. సోమవారం అర్ధరాత్రి పోచమ్మ మైదానం ప్రాంతంలో జరిగిన కూల్చివేతలపై తీవ్ర రాజకీయ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చర్యలపై రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తీవ్రంగా స్పందించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కూల్చివేతలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోచమ్మ మైదానంలో కోర్టు స్టే ఉన్నప్పటికీ అర్ధరాత్రి సమయంలో పోలీసులు కూల్చివేతలకు దిగడం అనుమానాస్పదమని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకే ఈ చర్యలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రజలకు తెలియకుండా దొంగ చాటుగా ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ అండతో పోలీసులు వారి తొత్తులుగా మారి ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. గతంలో గోదావరిఖని పట్టణంలోని ఓల్డ్ అశోక్ థియేటర్‌ను కూల్చివేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ స్థలంలో ఇప్పటివరకు ఏ నిర్మాణం చేపట్టారో ప్రజలకు చెప్పలేదని ఆయన ఆరోపించారు. అలాగే ప్రస్తుతం పోచమ్మ మైదానంలో కూల్చివేసిన స్థలాన్ని ఏ విధంగా ఉపయోగించబోతున్నారో కూడా ప్రభుత్వం వెల్లడించలేదని అన్నారు. ఈ విధంగా పారదర్శకత లేకుండా కూల్చివేతలు జరగడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. గతంలో రామగుండం ఎమ్మెల్యేగా పనిచేసిన సోమరపు సత్యనారాయణ హయాంలో అప్పటి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు అధికారుల అనుమతులతో నిర్మించుకున్న కట్టడాలను ఇప్పుడు అకస్మాత్తుగా కూల్చివేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. పేద ప్రజలు, చిరు వ్యాపారుల జీవనాధారంగా ఉన్న కట్టడాలను లక్ష్యంగా చేసుకుని కూల్చివేయడం అమానుషమని కోరుకంటి చందర్ విమర్శించారు. ఈ చర్యల వల్ల ఎన్నో కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని, వారి జీవితం సంక్షోభంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాలని, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని అన్నారు. దొంగ చాటుగా రాత్రి వేళల్లో కూల్చివేతలు చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. చట్టపరమైన ప్రక్రియలను పక్కనపెట్టి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనవకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కూల్చివేతల వ్యవహారంలో బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. అవసరమైతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం మానుకోవాలని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వ్యవహరించాలని కోరారు. పోలీసులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని, కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం



సరైంది కాదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూల విజయ రెడ్డి, బొడ్డు రవీందర్, గోపు ఐలయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. గోదావరిఖని పట్టణంలో కొనసాగుతున్న ఈ కూల్చివేతల వివాదం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## జియాగూడ మేకల మండి మూసివేతపై ఆందోళన ఉధృతి..

### వేలాది కుటుంబాల జీవనాధారంపై

### జీహెచ్ఎంసీ చర్యల ప్రభావం..

### "ప్రత్యామ్నాయం లేకుండా మార్కెట్ మూసివేత అన్యాయం...

### బాధితుల నిరసనకు బీఆర్ఎస్

### నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సంఘీభావం..



హైదరాబాద్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): హైదరాబాద్ నగరంలోని జియాగూడ మేకల మండిని జీహెచ్ఎంసీ అధికారులు మూసివేయించడాన్ని నిరసిస్తూ బాధితులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సంఘీభావం ప్రకటించి, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజు పని లేకపోతే రోజే గడవదు. ఇక్కడ ఎంతో మంది రోజుకూలీలు ఉన్నారు. పని లేకపోతే కుటుంబాలు నడవలేని పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ముందస్తు ఆలోచన లేకుండా జియాగూడ మేకల మండిని మూసి వేయడం అన్యాయం అని మండిపడ్డారు. నిరసనకు తరలివచ్చిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తూ, "మూసీ నది అభివృద్ధి పేరుతో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేయడానికే కావు. రాజకీయ లాభాల కోసమే ఈ చర్యలు చేపడుతున్నారు. వేలాది కుటుంబాల జీవితాలు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదు" అని ఆరోపించారు. నెలకు రూ.200 కోట్ల వరకు వ్యాపారం జరిగే మార్కెట్‌ను ఒక్కసారిగా మూసివేయడం సరైన నిర్ణయం కాదు. వేలాది కుటుంబాలు, లక్షలాది మంది జీవనాధారం ఈ మార్కెట్‌పైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వం రాష్ట్రాన్ని నడుపుతోందా లేక కామెడీ షో నిర్వహిస్తుందా?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. ఆదివారం లోపు జియాగూడ స్లాటర్ హౌస్ మార్కెట్‌ను తిరిగి ప్రారంభించకపోతే ఆందోళనను తారాస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. "1930 నిజాం కాలం నుండి ఈ మార్కెట్ కొనసాగుతోంది. నిజంగా అభివృద్ధి చేయాలనుకుంటే ముందుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తరువాత ఖాళీ చేయించాలి" అని సూచించారు. మరింతగా హెచ్చరిస్తూ, "ఆదివారం లోపు మార్కెట్ తెరవకపోతే సోమవారం జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు యాటలు కటింగ్ చేస్తాం" అని తెలిపారు. జియాగూడ మేకల మండిపై తీసుకున్న ఈ నిర్ణయం నగర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, బాధితులు తమ జీవనోపాధి కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి సిద్ధమవుతున్నారు.

## కస్తూర్బా పాఠశాల ఎస్‌ఓపై చర్యలు తీసుకోవాలి...

బీఎస్ఎఫ్ వినతి...

నాగర్‌కర్నూల్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): తిమ్మాజీపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఎస్‌ఓను తక్షణమే సస్పెండ్ చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ, తిమ్మాజీపేట కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రేక్షక పాత్ర పోషించడం బాధాకరమని అన్నారు. పాఠశాలలో సుమారు 230 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అక్కడ పనిచేస్తున్న ఎస్‌ఓ ఒకేచోట 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించకుండా సుమారు 50 శాతం లోపాలు జరుగుతున్నాయని, నాసిరకం ఆహారం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ హాస్టళ్లలో చదివే విద్యార్థులు ఎక్కువగా పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆహార నాణ్యత లోపించడం వల్ల భవిష్యత్తులో విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి స్పందిస్తూ, ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు వీరగాళ్ల రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంసద్ ఖేల్ మహోత్సవానికి క్రీడాకారుల సిద్ధం...

జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): మిడ్జిల్ మండల కేంద్రంలో సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26 నిర్వహణకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక క్రికెట్ మైదానంలో జడ్చర్ల నియోజకవర్గ సంసద్ ఖేల్ కోఆర్డినేటర్లు రాజేశ్వర్, పల్లె తిరుపతి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిట్ ఇండియా', 'ఫిట్ యువ ఫర్ విక్షిత్ భారత్' ప్రచారాల భాగంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలో ఈ నెల 9వ తేదీ నుంచి పోటీలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. క్రీడాకారులు సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పార్లమెంట్ సభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయికి ఎదగడానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్య అవకాశంగా నిలుస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు యువతలో జట్టుకృషి (టీమ్‌వర్క్) పెంపొందించడం ఈ మహోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో క్రికెట్, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభిన్న క్రీడలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీలు గెలుపోటములకు మాత్రమే పరిమితం కాకుండా, క్రమశిక్షణ కలిగిన యువతను తీర్చిదిద్దుతూ దేశ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, జంగయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### కిష్టారం గ్రామానికి చెందిన

## చెన్న ముదిరాజ్ బీఎస్పీ పార్టీలో చేరిక...



జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) బలోపేతం దిశగా జడ్చర్ల నియోజకవర్గంలో చేరికలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కిష్టారం గ్రామానికి చెందిన చెన్న ముదిరాజ్ బీఎస్పీలో చేరారు. జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, బీఎస్పీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కొత్తగా చేరిన నాయకులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గ ఇంచార్జ్‌లు పి. సుధాకర్, మొగులయ్య, ఉపాధ్యక్షులు బొంబాయి మహేష్, జడ్చర్ల మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు బెల్లం మహేష్, నాయకులు దారా మణిష్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంలో TSUTF వినతిపత్రం సమర్పణ...



జడ్చర్ల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): మిడ్జిల్ మండలంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మరియు తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కులగణన సర్వేలో పాల్గొన్న సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు సంబంధించిన గౌరవ పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదే విధంగా, జనాభా గణన 2027లో భాగంగా మే 2026లో చేపట్టబోయే హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (ూూ)లో మండలంలోని ఉపాధ్యాయులందరికీ విధులు కేటాయించాలని కోరారు. ఒక వేళ మండలంలో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉంటే, వారి అభిరుచికి అనుగుణంగా సమీప మండలాలకు విధులు కేటాయించాలన్నారు. ఈ వినతిపత్రాన్ని ుాఖుఖీ మండల కమిటీ తరపున హీణూ మేడం, వీ=ూ మేడంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ుాఖుఖీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు, మండల అధ్యక్షుడు సి. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శులు కె. రమేష్, జె. కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది....మరి




నాగర్‌కర్నూల్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. పాత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు విస్తృత సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, నిజాల కంటే అపోహలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశాస్త్రీయ ఆరోగ్య సూచనలను నమ్మవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ ఆర్‌ఎంఓ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ ప్రశాంత్, ప్రోగ్రామ్ అధికారులు సురేష్ బాబు, డాక్టర్ కృష్ణమోహన్, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారులు సృజన, డాక్టర్ వాణి, ఆర్‌బీఎస్‌కే వైద్య సిబ్బంది, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి గోపాల చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం సింగూర్ నీటి విడుదలకు హెచ్‌ఆర్సీని ఆశ్రయించిన పద్మ దేవేందర్ రెడ్డి..



మెదక్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): మెదక్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి హెచ్‌ఆర్సీని ఆశ్రయించారు. మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్‌ఆర్సీ) కమిషనర్‌ను కలిసి సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్ల పాటు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని, సింగూర్ జలాలను మెదక్ జిల్లాకు అంకితం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న చర్యల వల్ల జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని, సింగూర్ నీటి వినియోగంతో వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని వివరించారు. ప్రస్తుతం గణపూర్ ఆయకట్టు పరిధిలో పంటలు వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. పంటలు పొట్ట దశలో ఉండగా నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలస్యంగా క్రాప్ హాలిడే ప్రకటించడం వల్ల రైతులు నష్టపోయారని విమర్శించారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో కనీసం ఒక తడి నీరు అందిస్తే పంట నిలబడే అవకాశం ఉందని పేర్కొంటూ, రైతుల నష్టాన్ని నివారించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘణపురం ఆనకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని హెచ్‌ఆర్సీ కమిషనర్‌ను కోరారు. ఈ నీటి విడుదలతో ఎంఎన్, ఎఫ్ఎన్ కాలువల కింద ఉన్న పాపన్నపేట, కొల్చారం, హవేళి ఘణాపూర్, మెదక్ మండలాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రైతుల అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల్లోపు నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, కొడుపాక సర్పంచ్ కాశినాథ్ రావు, ఎంకేపల్లి మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం తదితరులు, అలాగే కొడుపాక, ఎంకేపల్లి, నాగ్సాన్‌పల్లి, గాజులగూడెం, చిత్రియల్ గ్రామాల రైతులు పాల్గొన్నారు. హెచ్‌ఆర్సీ సానుకూల స్పందన రైతుల వినతిపై హెచ్‌ఆర్సీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగూర్ నుంచి రైతులకు నీరు విడుదలయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన సిఫారసులు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ అంశంపై స్పష్టమైన సమాచారం అందిస్తానని కమిషనర్ తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం...

వేసవిలో నీటి సమస్యలు లేకుండా

చర్యలు తీసుకోవాలి...



నాగర్‌కర్నూల్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): నాగర్‌కర్నూల్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు సంబంధిత విభాగాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు రైతులకు మేలు చేసే విధంగా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి, కల్వకుర్తి మహాత్మా గాంధీ ఎత్తిపోతల, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టులు జిల్లాలో సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, భూసేకరణ మరియు నిర్మాణ పనుల స్థితిగతులను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఎక్కడైనా పనుల్లో జాప్యం జరుగుతున్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించి, నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో ప్రస్తుత నీటి నిల్వలపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాబోయే మూడు నెలలపాటు సాగు మరియు తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించగా, దీనిపై సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళిక అవసరమని ఆయన తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం, పంపింగ్ వ్యవస్థలు, సాగునీటి సరఫరాపై సమగ్ర ప్రణాళికతో పని చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి వనరులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా కొరత తలెత్తే అవకాశం ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్ల మరమ్మతులు, కొత్త వనరుల గుర్తింపు వంటి చర్యలను వేగంగా అమలు చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం స్పందించిన భార్యాభర్తలు

తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహంపరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక..

పెద్దపల్లి//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): పెద్దపల్లి పట్టణంలో తమపై జరుగుతున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తోడేటి బాపు, సంధ్య దంపతులు స్పష్టం చేశారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు బ్యానర్ల ద్వారా, ఇతర మార్గాల్లో తమపై తప్పుడు ప్రచారం చేస్తూ కుటుంబ ప్రతిష్టను దెబ్బతీయాలని యత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బుల వ్యవహారంపై కూడా విభిన్నంగా ప్రచారం జరుగుతోందని, ఒకసారి రూ. 34 లక్షలు, మరోసారి రూ. 43 లక్షలు అంటూ అసత్య సమాచారం వ్యాప్తి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా తమను, తమ కుటుంబాన్ని చెడ్డపేరు తెచ్చేలా దిగజారి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్, బంగారం స్కీమ్ పేరుతో మోసం చేశామన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని వారు ఖండించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే వాటిని ప్రజల ముందుకు తీసుకు రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ పరువు తీసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అసత్య ప్రచారం కొనసాగితే పరువు నష్టం దావా వేయడమే కాకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా తమపై ఆరోపణలు చేసిన వారు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఒడ్డం చిన్నయ్య, ఒడ్డం స్వరూప, కట్ల సరిత, జానకీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ...



గోదావరిఖని//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): గోదావరిఖని పట్టణంలోని జవహర్ నగర్ 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. 54వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యలతో కలిసి భూమి పూజ నిర్వహించి, ముగ్గు పోశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రజాప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక పేద కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ

## కార్యవర్గ ప్రమాణ స్వీకారం...



నాగర్ కర్నూల్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' కార్యక్రమం భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గ ప్రమాణ స్వీకారం సమావేశం మంగళవారం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీ కృష్ణ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ డీసీసీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం ప్రతి స్థాయిలో కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షర" గానం.. తెలుగు పాటకు ప్రాణం..

12 ఏళ్ల వయస్సులో పాటలతో అద్భుతాలు సృష్టిస్తున్న అక్షర..

ఐదు భాషల్లో పాటలు పాడగల నేర్పరి...

అక్షర కళకు అభినందనలు తెలిపిన శ్రీ సరస్వతి కళాపీఠం...

శభాష్ అక్షర" అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, బక్కని నర్సింలు, జర్నలిస్ట్ కేపీల అభినందనలు...



షాద్ నగర్ // ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): సుశీల ఆలపించిన మధుర గీతం కావచ్చు.. ఎస్ జానకి పాడిన అద్భుత గానం కావచ్చు.. చిత్ర గాన మాధుర్యం కావచ్చు.. వాణి జయరాం అందమైన గీతం అయి ఉండవచ్చు.. లతా మంగేష్కర్, ఆశా భోంస్లే గారి పాటలు ఏవైనా అవలీలగా పాడేస్తుంది.. భాష ఏదైనా దుమ్ము దులిపేస్తుంది.. పుష్కర కాలం వయసు కూడా లేని అమ్మాయి సినిమా పుట్టినప్పటి నుంచి నేటిదాకా అద్భుతః అనిపించుకున్న ఏ పాట అయినా అతి సునాయాసంగా పాడేస్తుంది.. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు శ్రోతలను ఇట్టే కట్టిపడేస్తోంది.. ఆ చిన్నారి మరెవరో కాదు షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) దంపతుల జన్మదిన ఉత్సవంలో తన పాటల పూదోటలో అందరినీ విహరింపజేసిన చిన్నారి అక్షర. అతి చిన్న వయసులోనే గానానికి పదును పెట్టి 12 ఏళ్ల వయసులో అద్భుతమైన పాటలను వేదికపై పాడుతూ అలరిస్తుంది. కనువిందు చేస్తుంది..

ఎవరీ అక్షర..?

ఈ అక్షర మరెవరో కాదు.. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన యాదగిరి



కూతురు. అయితే వృత్తిరీత్యా ఈ కుటుంబం హైదరాబాదులో స్థిరపడింది. చిన్నప్పటి నుంచి తెలుగు పాటపై ఇష్టాన్ని పెంచుకొని పాడటం మొదలు పెట్టింది. తెలుగు , హిందీ, కన్నడ, తమిళ తదితర భాషల్లో పాటలు పాడుతుంది.. క్రమంగా వేదికనెక్కి తన సత్తా చాటుతుంది. శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో షాద్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కెపితో కలిసి వెన్నెలైనా చీకటైనా పాట పాడి ఆకట్టుకుంది. అదే వేదికపై చిన్నారి పక్కన్నే ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు నిలబడి ప్రత్యక్షంగా పాటను ఆలకించి చిన్నారికి ఆశీస్సులు అందజేయడం విశేషం. పాటలను అలవుకగా చక్కగా ఆలపిస్తున్న తీరును అభినందించారు. ముఖ్యంగా హిందీలో "పంక్ హుథెతో ఊడ్ జాతీరే" పాట ఆలపించిన తీరు శోధనను విపరీతంగా ఆకట్టుకుంది. ఆరాధన సినిమాలోని అరే ఏమైంది పాటలు మరో యువ గాయకుడు క్రాంతి తో కలిసి పాడి శభాష్ అనిపించుకుంది. ప్రస్తుతం రాజధానిలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన తనకు ఆహ్వానం అందగానే హాజరై తన పాటలతో ఈ చిన్నారి పరవశింప చేస్తుంది. తాజాగా కేపీ జన్మదిన ఉత్సవంలో కూడా ఆయనతో కలిసి వెన్నెలైనా.. చీకటైనా.. అన్న పాటను పాడి అలరించింది. ఈ చిన్నారి ప్రతిభకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అబ్బురపడి చూశారు. బాలిక ప్రతిభను ప్రశంసించి ఆశీస్సులు అందించారు. ఈ చిన్నారి గానాన్ని విని ఎంతో పరవశించిపోయామని, ఇలాంటి మంచి కార్యక్రమానికి రావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్నారి అక్షరకు మరింత భవిష్యత్తు ఉండాలని.. అత్యుత్తమ స్థాయికి ఈ గాన కోకిల ఎదగాలని.. సినీ గాన కోకిలగా పేరు తెచ్చుకోవాలని ఆశీస్సులు అందిస్తోంది.

## కేశంపేట్ (షాద్‌నగర్)లో ఆంగ్ల ఫెస్ట్ ఘనంగా నిర్వహణ...



షాద్ నగర్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): కేశంపేట్ ఆదర్శ విద్యాలయంలో ఆంగ్ల ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, ఈఈఎల్ఎల్ వ్యవస్థాపకులు వెంకట్ పాల్గొనగా, విద్యార్థుల ఉత్సాహం మధ్య కార్యక్రమం విజయవంతంగా సాగింది. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తిని పెంపొందించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో స్కిట్స్, పాటలు, నృత్య ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పూర్తిగా ఆంగ్లంలోనే నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు" అని అన్నారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. చివర్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఆంగ్ల ఫెస్ట్ విజయవంతంగా ముగిసింది.

### షాద్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ

## ర్యాలీ ఘనంగా ప్రారంభం...



షాద్‌నగర్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ మండలంలోని చించోడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ స్రవంతి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది కలిసి నినాదాలు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం", "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది", "అయోడిన్ లేని ఉప్పు ఆరోగ్యానికి ముప్పు", "ఆకుకూరలు తిందాం రక్తహీనతను నివారిద్దాం", "మత్తు పదార్థాలు మానుకో జీవితం సుఖవంతం చేసుకో", "చికిత్స కన్నా జాగ్రత్త మిన్న" వంటి నినాదాలతో గ్రామమంతా చైతన్యం నింపారు. ర్యాలీ అనంతరం డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని, 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని ప్రకటించారని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది "టుగెదర్ ఫర్ హెల్త్: స్టాండ్ విత్ సైన్స్" అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి సమతుల్య ఆహారం, నియమిత వ్యాయామం, పరిశుభ్రత, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, తగినంత నీరు తీసుకోవడం వంటి అలవాట్లు ఎంతో అవసరమని వివరించారు. అలాగే ధూమపానం, మద్యపానం వంటి హానికర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హైస్కూల్ పీఈటీ చంద్రశేఖర్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## హరీష్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం...

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్...



షాద్ నగర్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): పెద్దషాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న మాజీ మంత్రి హరీష్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ మంగళవారం కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడైన హరీష్ రావుపై ఈ విధంగా చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ కక్షసాధింపుల భాగంగానే ఈ అరెస్ట్ జరిగినట్లు కనిపిస్తోందని రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలను ప్రజలు సహించరని హెచ్చరించారు. హరీష్ రావు త్వరలోనే న్యాయం పొందుతారని, బీఆర్ఎస్ పార్టీ ఆయనకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల సదస్సుకు ఆహ్వానం...



ఓదెల//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కారుల సదస్సుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ ఇంచార్జి కుమార్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 18న తార్నాకలో జరగనున్న సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా హాజరుకావాలని ఫోరమ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంపై ముఖ్యమంత్రితో చర్చించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్, కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ గుండు దయానంద్, కన్వీనర్ జగన్ యాదవ్, సికింద్రాబాద్ కన్వీనర్ ఆర్.కే. భూపాల్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు...

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి...

### కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాలు...




నాగర్ కర్నూల్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణను సక్రమంగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అమరేందర్, సంబంధిత విభాగాల అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో కలిసి రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు ఒక లక్ష నలభై మూడు వేల ఎకరాల్లో వరి సాగు జరిగినట్లు తెలిపారు. దాదాపు 4 లక్షల 53 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, మెప్మా విభాగాల అధికారులు సమిష్టిగా పని చేసి రైతులకు సకాలంలో సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రేడ్-ఏ రకానికి క్వింటాలుకు రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 మద్దతు ధరగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు. అదే విధంగా సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా అందించబడుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కేంద్రాలను ఎత్తైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. గోనె సంచుల భద్రపరచడానికి సరిపడా ఏర్పాట్లు చేయడంతో పాటు రైతులకు నిబంధనల ప్రకారం గోనె సంచులు అందించాలని అధికారులకు ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుళ్లు, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ప్యాడి క్లీనర్ లేదా ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, రైతుల వద్ద నుండి వరుస క్రమంలో కొనుగోలు చేయాలని చెప్పారు. అకాల వర్షాలు సంభవించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రాల్లో టార్పాలిన్లు సమృద్ధిగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలింపులో ఎలాంటి అంతరాయం లేకుండా రవాణా సదుపాయాలు, లారీలు, హమాలీలను సిద్ధం చేయాలని స్టీల్ సప్లైఅధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు కలిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి, ఫీల్డ్ సప్లై మేనేజర్, జిల్లా కోపరేటివ్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రైస్ మిల్లర్ల యాజమాన్యాలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలి...

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లిటౌన్ //ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా లేదా డబ్బులు ఆశించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామితో కలిసి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులకు సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రోగులు మరియు వారి సహాయకుల కోసం అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సదారం శిబిరాన్ని ప్రత్యేక భవనానికి తరలించినట్లు పేర్కొన్న కలెక్టర్, జిల్లా మెడికల్ బోర్డు తరలింపును కూడా సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యులు సమయానికి విధులకు హాజరవుతున్నారో లేదో పర్యవేక్షించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను అవుట్‌సోర్సింగ్ విధానంలో త్వరితగతిన భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఆసుపత్రి సేవలను మరింత విస్తరించేందుకు అవసరమైన పరికరాల జాబితాను అంచనాలతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఆరోగ్య పరీక్షల ఫలితాల అందజేతలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఈ స్థాయిని మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈఎన్‌టి విభాగానికి అవసరమైన పరికరాలు సమకూర్చి, ఓపీ సేవలు ఆలస్యం లేకుండా అందించాలని ఆదేశించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంపై ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వార్డుల్లో పనిచేసే వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకుండా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోరెన్సిక్ విభాగంలో వైద్యుల కొరత ఉన్నందున అవసరానికి అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ప్రతి రోగికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అందజేసిన 20 ఏసీలు, 23 ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రోగులు మరియు వారి బంధువులు నిల్చోకుండా కూర్చునేలా తగిన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రతి విభాగం హెచ్‌ఓడీలు నెలవారీగా నిర్వహించిన శస్త్రచికిత్సల వివరాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు ఎమ్మెల్యేల ప్రశంస పత్రాలు...





నాగర్ కర్నూల్ టౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో వైద్య సేవలను సమర్థవంతంగా అందిస్తున్న డాక్టర్లకు స్థానిక ఎమ్మెల్యేలు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ మండలానికి చెందిన పెద్ద ముద్దునూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి, బిజినేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందిస్తున్నందుకు, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేస్తున్నందుకు వారి కృషిని ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా గ్రామాల వరకు వైద్య సేవలు చేరుతున్నాయని, వైద్య సిబ్బంది కృషితో అనేక వ్యాధులను ముందుగానే గుర్తించడం సాధ్యమవుతోందని తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ రవి నాయక్, డిప్యూటీ డీఎంహెచ్వో భరత్ రెడ్డి కూడా పాల్గొని డాక్టర్ల సేవలను కొనియాడారు. వారి కృషిని గుర్తిస్తూ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైద్యులు, తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోమని తెలిపారు. భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ అవుతూ గ్రామ గ్రామానికి వెళ్లి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్య సేవలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక శిబిరాల్లో రోగులకు ఉచిత పరీక్షలు, మందులు అందజేస్తామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఏవైనా సమస్యలు ఉన్నప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అలా చేస్తే వ్యాధులను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్లను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ల సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ గుర్తించారు.

### ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి

## 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డుల ప్రదానం...






పెద్దపల్లిటౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహిస్తూ 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సిబ్బంది పనితీరును మెరుగు పరచడం, సేవా దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా ప్రతి నెలా ఈ అవార్డులను అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ నెలకు గాను తమ విధుల్లో విశేష ప్రతిభ కనబర్చిన ఇద్దరు సిబ్బందిని 'స్టార్ పెర్ఫార్మర్లు'గా ఎంపిక చేశారు. ఆసుపత్రి ఫార్మసీ విభాగంలో సేవలందిస్తున్న శ్రీమతి జి. కవిత (ఫార్మాసిస్ట్) మరియు ఆప్టోమెట్రీ విభాగంలో ప్రతిభ చూపిన శ్రీమతి ఎస్. శైలజ (ఆప్టోమెట్రిస్ట్) ఈ నెలకు గాను అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ, సిబ్బందిలో పోటీతత్వం, సేవా భావం పెంపొందించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి విభాగంలో ఉత్తమంగా పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రతి నెలా గౌరవించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డా. విజయ్ కుమార్,నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న సిబ్బందిని తోటి ఉద్యోగులు అభినందించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం...




పెద్దపల్లిటౌన్//ఏప్రిల్ 07 (ఆకాంక్ష ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని,ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి వ్యక్తి చేతిలోనే ఉందని అన్నారు. మంచి జీవనశైలి, సమతుల ఆహారపు అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. సీజన్‌కు అనుగుణంగా లభించే తాజా కూరగాయలు, పండ్లు, మిల్లెట్స్, పెరుగు వంటి పోషకాహారంతో పాటు ఖర్జూరం, బాదం వంటి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ఉప్పు, చక్కెరలను మితంగా తీసుకోవాలని, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక వంటి వ్యాయామం చేయాలని తెలిపారు. బయటి ఆహారం, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. రోజూ తగినంత నీరు తాగడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులు అయిన సిగరెట్, బీడీ, తంబాకు వాడకూడదని స్పష్టం చేశారు. 14 నుండి 15 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న వ్యాక్సిన్లు 12 రకాల వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. స్వయంగా మందులు వాడకుండా, వైద్యులు సూచించిన మందులను మాత్రమే సరైన మోతాదులో తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లిలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని పరీక్షలు, రక్తపరీక్షలు, స్కానింగ్‌లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించడం ద్వారా ఆరోగ్య భద్రతతో పాటు ఆర్థిక భారం తగ్గించుకోవచ్చని సూచించారు. ఇక్కడ పుట్టిన శిశువులకు చిన్నపిల్లల వైద్యుల సేవలు,అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నామని తెలిపారు. టీ-హబ్ ద్వారా వివిధ నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డీపీఎంఓ రమేష్, ఎస్‌యూఓ రవీందర్ తదితరులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.